بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 3 సంచిక 37

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

13 సెప్టెంబర్ 2018, 03 మొహర్రం 1440 హి.ఖ, 13 తబూక్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّهَا الَّذِیۡنَ اٰمَنُوۡا
لَا تُبۡطِلُوۡا صَدَقٰتِکُمۡ
بِالۡمَنِّ وَالۡاَذٰی

“ ఓవిశ్వాసులారా! దాంభికముతో, ఇతరులకు బాధను కలుగునట్లు నడుచుకొని మీ దానములను వ్యర్థము చేసుకొనకుడు. ”

**(బఖ్రహ్ : 265)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**అల్లాహ్, అతని దాసుల హక్కులను గురించి ఒక ధనికుడిని అడిగినట్లే ఒక భిక్షకునిని అడుగబడును. అతని కంటే అధికముగానే. తాత్కాలిక జీవితమును నమ్మి అల్లాహ్‌కు పూర్తిగా దూరమైనవాడెంత దురదృష్టవంతుడో?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఓ ఇస్లామ్ ఉలమాలారా! నన్ను నిరాకరించుటలో తొందరపడకుము. మానవుడు తొందరగా అర్థం చేసుకోలేని రహస్యాలనేకములు గలవు. ఒక మాటను వినిన వెంటనే త్రోసి పుచ్చకుము. ఇది అల్లాహ్ మార్గము కాదు. మీ యందు కొన్ని తప్పులే లేనిచో మీరు కొన్ని హదీస్‌లను భిన్నముగా అర్థం చేసుకోకున్నచో న్యాయధిపతి అయినా మసీహ్ మౌవూద్ రాక వ్యర్థమై ఉండేది. మరియమ్మ కుమారుడు ఏసు ఆకాశము నుండి దిగి మహ్ది సహాయముతో అందరిని బలవంతముగా ముస్లిములుగా మార్చుటకు యుద్ధము చేయునను మీ నమ్మకము ఇస్లామ్‌ను అపవాదమునకు గురి చేయుట కాదా?. ధర్మము కొరకు బలవంతము సరియైనదని పవిత్ర ఖుర్ఆన్ నందు ఎక్కడ గలదు?. అల్లాహ్ ఖుర్ఆన్ నందు ఇట్లు ఆదేశించి ఉన్నాడు. “ లా ఇక్రా ఫిద్దీన్ ” అనగా ధర్మము నందు బలవంతము తగదు. మరి మరియమ్మ కుమారుడు ఏసుకు బలవంతము చేయు అధికారము ఎట్లు ఇవ్వబడును?. ధర్మము నందు బలవంతము పనికి రాదు. లేదని మొత్తము ఖుర్ఆన్ చాటుచున్నది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమున చేయబడిన యుద్ధములు బలవంత ధర్మ ప్రచారమునకు గాకా క్రింది కారణాల వలన చేయబడినవని స్పష్టముగా తెలుపుచున్నది.

అధిక ముస్లిములను హతమార్చిన వారిని, కొందరిని స్వగ్రామముల నుండి వెడలగొట్టి అన్యాయము చేసిన వారిని శిక్షించుటకు యుద్ధము అని వార్యమయ్యేను. అల్లాహ్ చెప్పినట్లు “ ఉజిన లిల్లజీన యుకాతులూన బి అన్నహుం జులిమ వ ఇన్నల్లాహా అలా నస్రిహిం లఖదీర్ ” అనగా అన్యాయమునకు గురైన విశ్వాసులకు వారితో యుద్ధము చేయు అవిశ్వాసుల నెదుర్కొనుటకు అనుమతించబడినది. అల్లాహ్ సర్వాధికారి. అతడే వారిని ఆదుకొనును. లేదా

తమను రక్షించుకొనుటకు చేసిన యుద్ధములు. ఇస్లామ్‌ను పూర్తిగా రూపుమాపుటకు దండెత్తి వచ్చిన వారిని గాని, తమ దేశము నందు ఇస్లామ్ ప్రచారము ఆపు వారిని గాని ఎదుర్కొని తమ రక్షణ కొరకై చేయవలసిన యుద్ధములు. లేదా

దేశమునందు స్వతంత్ర వాతవరణమును స్థాపించుటకు చేయబడు యుద్ధము. ఈ మూడు విధముల యుద్ధములు తప్ప మరే విధమైన యుద్ధము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంగాని వారి ఖలీఫాలు గాని చేయలేదు. ఇతర జాతుల అన్యాయమును ఇస్లామ్ సహించి సంయమనమునకు కృషి చేసినట్లు మరే జాతి యందు కానరాదు. మరి వచ్చు మసీహ్, మహదీ గారు వచ్చిన వెంటనే లోకులను హతమార్చుటకెట్లు పూనుకొందురో?.

ఇస్లామ్ కష్టనష్టాలు తెలియక ధర్మముతో సంబంధము లేక తమ తప్పిదములలో తలమునకలై ఈ దర్గాధిపతులు, మతా చారులు, దివారాత్రులు గడుపుచున్నారు. వారి సభల యందు వివిధములైన సంగీత సాధనములే కానవచ్చును కాని పవిత్ర ఖుర్ఆన్ గాని హదీస్ గ్రంథములు గాని ఎక్కడా కానరావు. పైగా ముస్లిముల మార్గదర్శకులమని ప్రవక్త అనుయాయులమని చిలుక పలుకులు పలుకుచుందురు.

ప్రతి వాడు నేను అల్లాహ్‌ను అభిమానింతునని అనవచ్చును. కాని ఆకాశ సాక్ష్యము ధృవపరచిన వాడే అల్లాహ్‌ను అభిమానించును. ప్రతివాడు నా ధర్మము సత్య ధర్మమని వాదించును. ఈ ప్రపంచమునందే ఎవని ధర్మమునకు కాంతి, మార్గ దర్శనము లభించునో వాని ధర్మము సత్యమైనది. ప్రతివాడు నాకు మోక్షము లభించును అని అనును. కాని ఈ లోకము నందే మోక్షపు కాంతిని చూచిన వాడే సత్యవంతుడు.

సోదరులారా! ధర్మ సేవా అవసరాలను పూర్తిచేయు సమయమిదే. ఈ విలువైన సమయము మరల రాదని తెలుసుకొనుము. సంపన్న ప్రవక్త అనుయాయులై కూడ అధైర్యపడుదురా?. ఆకాశముపై దేవదూతలు మీ సత్యమార్గము చూసి ఆశ్చర్యపడి మిమ్ము కొనియాడు కార్యము లోనరించుము.

ఈ నా బోధ మీకు లాభము కలుగజేయునుగాకా! మీరు భూమిపై మెరియు తారలుగా అగు మార్పులు మీ హృదయములయందు ఉద్భవించు గాకా!? మీ ప్రభువు నుండి మీరు పొందిన కాంతితో ఈ భూమి ప్రకాశించుగాకా! ఆమీన్.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 31-33)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2016)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## అల్లాహ్ తఆలా ఉనికి

## (దైవ ఏకత్వము - ప్రపంచ మతాలు)

శ్రోతలారా! జీవితము అంకితము చేసినచో ఆహార కొరత ఏర్పడునని కొందరు అవివేకులందురు. విశ్వాస బలహీనత వలన ఇటువంటి ఆలోచన హృదయములో కలుగును. ఎందుకనగా అల్లాహ్ ఆహారము నొసంగువాడు. తనకు అంకితమైన వానిని ఎన్నడు వీడడు. వారి ఆహారము నొసంగడమే కాక వారి సంతానము, వారి బంధు మిత్రులను కూడ బహుమానములతో సత్కరించును.

తిర్మిజి షరీఫ్‌లో ఒక హదీసు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఇద్దరు సోదరులుండిరి. ఒక సోదరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విద్య, విజ్ఞానము పొందుటకు వచ్చేవాడు. రెండవ సోదరుడు సంపాదించేవాడు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద సోదరుడు (ఇతడు సంపాదనలో నాకు సహకరించడం లేదని) తన సోదరుని గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతని శుభము వల్లనే నీకు ఆహారము లభించుచున్నది కావచ్చు. **(తిర్మిజి హదీస్ సంఖ్య 2448)**

ఈ విషయములో ఖాలిదే అహ్మదియ్యత్ అబుల్‌అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

"ఇంట్లో అన్నదమ్ములము, అక్కా చెల్లెల్లము విద్యావసరాల కొరకు వారి వద్దకు పోయేవారము. వారు తమ జేబులో చెయ్యి పెట్టేవారు. నగదున్నచో వెంటనే ఇచ్చేవారు. చాలా సార్లు నగదు వుండేది కాదు. కనుక లేనిచో రేపు తీసుకోగలరని చెప్పేవారు. మా తండ్రి జీవితాంకితులు. ప్రపంచపరంగా ధనికులు కాకుండిరి. తెల్లారి మేము వెళ్లగా అటులనే జేబులో చెయ్యి పెట్టి మాకు కావలసిన నగదు సంతోషముతో మాకిచ్చేవారు. అబ్బాజాన్ వద్ద ఏదో డబ్బుల యంత్రముంది. రాత్రి దానిని నడిపి డబ్బులు తయారు చేసి ఉదయం మాకిస్తారని మేము ఆలోచించే వారము. పరస్పరము చెప్పుకునే వారము కూడ. ఇటువంటి బాహ్య యంత్రము వారి వద్ద లేకుండెనను విషయము విధితమే. కాని రాత్రి చీకటిలో వీచే ప్రార్థన, దృఢ నమ్మక యంత్రము తప్పక వారి వద్ద నుండెను. ఇదే అన్నిటి కంటే వారి అధిక విలువైన యంత్రము".

**(రిసాలా మిష్కాత్ సెప్టెంబర్ 2014 సంపుటి 33 పుట 9)**

తన జీవితమును అంకితము చేసి, ధార్మిక విద్యనభ్యసించి, ఇస్లాం పతాకమును ఎగురవేయుచు ప్రచారము వంటి పవిత్ర మార్గములో నడుచునో అతని జీవితములోని ప్రతి క్షణం అల్లాహ్ తాజా సజీవ సహాయ చిహ్నములను వీక్షించునని నేను ఉదాహరణగా మీముందుంచిన సంఘటనలు స్పష్టము చేయును.

అల్లాహ్ కొరకు తమ జీవితమును అంకితము చేయువారికి لَهُمُ الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا వాగ్దానము మేరకు ప్రాపంచిక సత్కారములతో కూడ సన్మానించును. ఈ విషయములో గౌ అబ్దుల్ వహాబ్ ఆదమ్ మిష్నరీ ఇన్చార్జి ఘానాకు లభించిన ప్రాపంచిక సత్కారములను హుజూరె అన్వర్ తమ ఖుత్బాలో ప్రస్తావించిరి. వారికి అమెరికా Inter Religous and International Federation for Peace తరపున Ambassador for Peace సత్కారము లభించెను. ఘానా ప్రభుత్వము తరపున Companion of the order of the Volta తో సన్మానించబడిరి. University of Cape Coast తరపున గౌరవ డాక్టరేట్ PhD పట్టా లభించెను.

వీరి సన్మానములను ప్రస్తావించిన తర్వాత హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"సదుద్దేశముతో అంకితము చేసినందుకు ఈ శుభములు అనగా ధార్మిక సేవతో పాటు అల్లాహ్ వారికి ప్రాపంచిక సన్మానములు కూడ లభించినవి. అంకితము చేయనిచో ఏ పనిలో యుందురో తెలియదు. వహాబ్ గారెవరో ఎవరికి తెలిసేది కాదు".

**(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

జీవితాంకితులు స్వయముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అహ్మదియ్య ఖిలాఫత్ సత్యమునకు నిదర్శనము. జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం పొందిన ప్రచారకుల గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ధర్మము నేర్చుకొనుటకు సంస్థ కేంద్రములో వచ్చుట, పూర్తి సమ్మతముతో ధర్మమును నేర్చుకొనుట, తమ జీవితములను ధర్మము కొరకు అంకితము చేయుట, అనంతరం పూర్తి విశ్వసనీయతతో తమ అంకితమును నిర్వర్తించుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిషన్‌ను పూర్తి చేయుటకు ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధమగుట ఖిలాఫతె అహ్మదియ్య సత్యమునకు నిదర్శనము".

**(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

శ్రోతలారా! నేటి కాలములో జీవితాంకితమును మించి మరొక విషయము లేదు. అల్లాహ్ వాగ్దానములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ప్రకారము ఇస్లాం, అహ్మదియ్య సంస్థ తప్పక విజయము సాధించును. ఇది మన కొరకు తీర్మానించబడినది. ఆ స్పష్టమైన విజయ దినము మన ముందు ప్రకాశించుటకు గతము కంటే ఎక్కువ మన జీవితములను, మన పిల్లల జీవితములను అల్లాహ్ సన్నిధిలో అంకితము చేయు అవసరము గలదు. గతము కంటే అధిక ఆత్మోత్తేజముతో పనిచేయవలెను. ఆమీన్.

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉత్తేజభరిత ఉపదేశముతో నేను మీతో సెలవు తీసుకుంటాను. తమ సంస్థను ఉపదేశించుచు వారిట్లనిరి.

"నా సంస్థకు ఆదేశమిచ్చుచు ఈ విషయమును తెలుపుట నా కర్తవ్యమని నేను భావించుచున్నాను. దీనిని వినుట లేక వినకపోవుట ప్రతి ఒక్కరి ఇష్టము. మోక్షము కోరువాడు, పవిత్ర జీవితము, శాశ్వత జీవితమును కోరువాడు అల్లాహ్ కొరకు తన జీవితమును అంకితము చేయవలెను. నా జీవితము, నా మరణము, నా త్యాగములు, నా ప్రార్థనలు సర్వం అల్లాహ్ కొరకే అను స్థాయికి ప్రతి ఒక్కరు ఎదుగవలెను. హజ్రత్ ఇబ్రాహీమ్ వలె అతని ఆత్మ ప్రకటించవలెను. (أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ) మానవుడు దేవునిలో లీనము కానంత వరకు, దేవునిలో మరణించనంత వరకు నూతన జీవితము పొందలేడు. దేవుని కొరకు జీవితమును అంకితము చేయుటయే నా జీవిత ముఖ్య ఉద్దేశముగా నేను భావించుచున్నట్లు మీరు చూచెదరు. నా ఈ కార్యమును మీలో ఎంత మంది ఇష్టపడుచు, దేవుని కొరకు జీవితమును అంకితము చేయు కోరిక గల వారున్నారో మీరు గమనించవలెను".

**(అల్‌హకమ్ సంపుటి 4 నం.21 తేది 31 ఆగస్టు 1900 పుట 4)**

وَآخِرُ دَعْوَانَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

# జుమా ప్రసంగము

గత ఆదివారం తన శుభములన్నిటిని పంచుతూ, అల్లాహ్ తఆలా శుభములను ప్రదర్శిస్తూ వార్షిక సభ ఇంగ్లాండ్ ముగిసినది. అల్‌హందులిల్లాహ్. ఈ మూడు రోజులు చాలా శుభప్రదమైనవి. సంవత్సరమంతయు జల్సా సాలాన కార్యక్రమములు కొనసాగుతూనే ఉంటాయి. కాని చివరి మూడు నాలుగు మాసాలలో నిర్వహాకులు మరియు స్వచ్ఛంధ సేవకులు చాలా ఎక్కువగా తయారి పనులలో నిమగ్నమై పోతారు. ప్రత్యేకించి జల్సా ప్రారంభించుటకు రెండు వారముల ముందు స్వచ్ఛంధసేవకుల సంఖ్యను అధికముగా పెరుగుతూ ఉంటుంది. ప్రత్యేకించి హదీఖతుల్ మహ్దిలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయుటకు సేవకులు తమ శక్తులన్నింటిని ఖర్చు చేస్తుంటారు.

కావున జల్సా తమ వారి విశ్వాసాన్ని పటిష్టం చేస్తూ, సోదర భావాన్ని పెంచడమే కాకుండా ముస్లిమేతరులకు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చి తెలియపర్చుటకు ఒక వేదికగా నిలుస్తుంది. జల్సా రెండవ రోజు నాటి ఉపన్యాసంలో సంవత్సరములో అల్లాహ్ తాలా అనుగ్రహములు ఏ స్థాయిలో వర్షించినవో వాటిని సంక్షిప్త రూపంలో ప్రస్తావించడం జరుగుతుంది. అంతేగాకా ఆ సంధర్భమును పురస్కరించుకొని అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపడం జరుగుతుంది. అల్లాహ్ తాలాకు తెలుపే ఆ కృతజ్ఞతల వలన అల్లాహ్ తాలా మిక్కిలి కృతజ్ఞతలు చెప్పించుటకు జల్సా సాలానా లోనే వరాలను కురిపించడం ప్రారంభిస్తాడు. వాటిని గూర్చి అతిథియేతరులు కూడ జల్సాను గూర్చి తమ అభిప్రాయములను వ్యక్తపర్చుతుంటారు.

మరల ఫలఫ్ఫాయిన్ నుండి వచ్చిన ఒక మహిళ అతిథి ఎలీనా లోబస్ గారు, ప్రస్తుతం వారు అరబ్ న్యూస్ చానల్‌లో పని చేయుచున్నారు. గత సంవత్సరం వీరు మెనీలా బుల్‌టన్ పాత్రికేయురాలిగా జల్సాలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం వీరు రెండవసారి తమ స్వీయ ఖర్చులతో జల్సాలో పాల్గొన్నారు. వారిట్లనిరి. నేను రెండవసారి జల్సా సాలానలో పాల్గొన్నాను. ప్రతి సంవత్సరము జల్సా సాలాన ఏర్పాట్లు మరియు ఇతర అంశాలను నన్ను పదే పదే ప్రభావితం చేస్తున్నాయి.అదే విధముగా ప్రజల విశ్వాసాన్ని చూసి, ప్రత్యేకించి వివిధ జాతులకు చెందిన ప్రజలు జల్సాలో పాల్గొని ఎంతగా కలసిమెలసి పోతారనగా వారిని గుర్తుపట్టడం చాలా కష్టతరమవుతుంది మొ॥వాటిని చూసి మనస్సు ఆనందంతో పరువళ్ళు త్రొక్కుతుంది. ఫ్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. నిర్వహించదలచినచో ఫ్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించగలరు. లేదా కొనసాగుచున్న కార్యక్రమాలనే అనువాదం చేసి వినిపించగలరు. మన లోటుపాట్లు కూడ మనకు వెంట వెంటనే తెలియడం ఇది కూడ ఒక అదృష్టమే.

అక్కడి నుండి ఒక టీ.వి చానల్ ఫోటోగ్రాఫర్ కూడ వచ్చారు. వారిట్లనిరి. ఇదొక మరిచిపోని అద్భుత సన్నివేశం. సేవకుల నుండి అధికారుల వరకు అందరు సద్భావనతో, ప్రేమానురాగాలతో వ్యవహరించసాగిరి. జల్సా యొక్క ఉపన్యాసాలు, ప్రసంగాలు నా మేథస్సును చురుకుగా చేశాయి. స్వచ్ఛమైన ముసల్మానులు ఎవరు అనే విషయాన్ని మీరు ఆచరణాత్మకముగా మాకు తెలియజేసారు. 2015వ సం॥లోనే నాకు జమాఅత్‌తో పరిచయం ఏర్పడింది. కాని ఇక్కడికి వచ్చినాక తెలిసింది నేను నా ఇంట్లోనే ఉన్నానని. ఒక మానవునిగా ప్రతి వ్యక్తి ఇతరులతో గౌరవముగా, మర్యాద నడుచుకోవడం వారి బాధ్యత. నిస్సహాయులకు సహాయమందించాలి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 ఆగష్టు 2018 ( 10 జహూర్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఆదివారం తన శుభములన్నిటిని పంచుతూ, అల్లాహ్ తఆలా శుభములను ప్రదర్శిస్తూ వార్షిక సభ ఇంగ్లాండ్ ముగిసినది. అల్‌హందులిల్లాహ్. ఈ మూడు రోజులు చాలా శుభప్రదమైనవి. సంవత్సరమంతయు జల్సా సాలాన కార్యక్రమములు కొనసాగుతూనే ఉంటాయి. కాని చివరి మూడు నాలుగు మాసాలలో నిర్వహాకులు మరియు స్వచ్ఛంధ సేవకులు చాలా ఎక్కువగా తయారి పనులలో నిమగ్నమై పోతారు. ప్రత్యేకించి జల్సా ప్రారంభించుటకు రెండు వారముల ముందు స్వచ్ఛంధసేవకుల సంఖ్యను అధికముగా పెరుగుతూ ఉంటుంది. ప్రత్యేకించి హదీఖతుల్ మహ్దిలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయుటకు సేవకులు తమ శక్తులన్నింటిని ఖర్చు చేస్తుంటారు. ఆ సేవకులలో యువకులు, ఖుద్దాములు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అక్కడ అడివిని పోలి ఉన్నటువంటి ప్రాంతాన్ని తమ శక్తులన్నింటిని ధారపోసి ఒక నగరముగా తీర్చిదిద్దడం జరుగుతుంది. ఇది సాధారణమైన విషయం కాదు. నూటికి నూరు శాతం ఇందులో నైపుణ్యంగలవారు ఉంటారను కోవడం కూడ పొరపాటే. మన ముందున్న ఇవన్నియు, మనము పొందుతున్న ఈ ఫలితాలు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహముల వలనే సాధ్యమవుతుంది. అల్లాహ్ తాలాయే ఈ ప్రయత్నాలకు ఊహించని విధముగా ప్రతిఫలములను అందిస్తున్నాడు. విచ్చేసిన అతిథులు కూడ ఈ పరివర్తనంను చూసి ఆశ్చర్యమును వ్యక్తం చేస్తారు. ఆపై సేవకుల సంకల్పసిద్ధిని చూసి వారిని కొనియాడుతుంటారు. జల్సాకు ముందు నుండి సేవలందిస్తున్న సేవకులు ప్రత్యేకించి జల్సా రోజులలో మిక్కిలి ఉత్సాహంతో సేవలందించుటకు ప్రయత్నిస్తుంటారు. యువకులు, వృద్ధులు, బాలబాలికలు, పురుషులు, స్త్రీలు అందరు ఆయా సేకార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. చిన్నలు, పెద్దలు అందరు ఏ విధముగా సేవా కార్యక్రమాలలో నిమగ్నమై పోతున్నారో చూసే అతిథియేతరులకు ఇదొక అద్భుతమైన దృశ్యం. ఇలాంటి దృశ్యాలను చూడని అతిథులు కూడ వీరిని చూసి చాలా ప్రభావితులై పోతుంటారు. తరువాత వారు ఒక అసాధరణమైన అభిప్రాయమును ఈ సేవకులను గూర్చి వ్యక్తపర్చుతుంటారు. మరల సేవకుల సేవలను ఆస్వాదించి జల్సా వారిని చాలా భాగా ప్రభావితం చేసిందని, వారి జీవితాలనే మార్చిందని, ముసల్మానులు కానప్పటికి ఇస్లాం బోధనల ప్రభావంత తమపై చాలా వరకు పడిందని, ఇస్లాం మరియు జమాఅత్ అహ్మదియ్యలను గూర్చి అనేక విషయాలను తెలుసుకున్నామని, ఇస్లాం వ్యతిరేక భావలను వీడి ఇస్లాం అందమైన బోధనలను తెలుసుకున్నామని తమ అభిప్రాయములను వ్యక్తపరుస్తుంటారు.

కావున జల్సా తమ వారి విశ్వాసాన్ని పటిష్టం చేస్తూ, సోదర భావాన్ని పెంచడమే కాకుండా ముస్లిమేతరులకు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చి తెలియపర్చుటకు ఒక వేదికగా నిలుస్తుంది. జల్సా రెండవ రోజు నాటి ఉపన్యాసంలో సంవత్సరములో అల్లాహ్ తాలా అనుగ్రహములు ఏ స్థాయిలో వర్షించినవో వాటిని సంక్షిప్త రూపంలో ప్రస్తావించడం జరుగుతుంది. అంతేగాకా ఆ సంధర్భమును పురస్కరించుకొని అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు

తెలుపడం జరుగుతుంది. అల్లాహ్ తాలాకు తెలుపే ఆ కృతజ్ఞతల వలన అల్లాహ్ తాలా మిక్కిలి కృతజ్ఞతలు చెప్పించుటకు జల్సా సాలానా లోనే వరాలను కురిపించడం ప్రారంభిస్తాడు. వాటిని గూర్చి అతిథియేతరులు కూడ జల్సాను గూర్చి తమ అభిప్రాయములను వ్యక్తపర్చుతుంటారు.

ఇప్పుడు నేను కొందరి అతిథుల అభిప్రాయములను సంక్షిప్తముగా మీకు వినిపిస్తాను. తద్వారా సభ శుభములు ఇతరులను ఎలా ప్రభావితం చేసెనో మీకు తెలియును.

బెనిన్ నుండి సభలో పాల్గొనుటకు వచ్చిన ఒక అతిథి వ్యాలెంటైన్ హోదె ఎనిమిది సం॥లు మంత్రిగా యుండిరి. ప్రస్తుతం లోక్ సభ సభ్యులుగా యున్నారు. వారిట్లనిరి. నేను ఒక పెద్ద నగదు ఖర్చు చేసి కూడ పొందనిది ఈ సభలో పాల్గొని పొందినాను. ఏ వాతావరణములో యుండే అవకాశము నాకు లభించినదో అదొక శాంతియుత, ఆధ్యాత్మిక వాతావరణమై యుండెను. నలుబది వేల మంది పాల్గొన్న ఇంత క్రమశిక్షణ గల సమావేశములో నేనిప్పటి వరకు పాల్గొనలేదు. విభిన్న జాతులు, రంగులు, వంశముల వ్యక్తులైనను మంచి శాంతియుత వాతావరణముండెను. ఎటువంటి వివాదము, జగడము సంభవించలేదు. ప్రతి ఒక్కరు మరొకరి సేవలో నిమగ్నమై యున్నారు. చిన్నా పెద్దా, వృద్ధులు, యువకులు, స్త్రీలు, బాలికలు అందరు గొప్ప ప్రవర్తనలతో ఇతరుల విశ్రాంతి కొరకు సేవలందించుచున్నారు. నా దృష్టిలో ఇది చాలా అద్భుతమైన విషయము. ఇంత సమూహములో రక్షకభటులు గాని సైన్యము గాని లేకపోవడం కూడ ఆశ్చర్యకమైన విషయమే. ప్రతి చోట జమాఅత్ అహ్మదియ్య సేవకులు మాత్రమే పని చేయుచున్నారు. నేటి కాలములో నిస్వార్థము, సదుద్దేశముతో సేవలందించుట ఎలా సాధ్యమని నేను ఆలోచించుచుంటిని. ఇదంతా అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ నాయకత్వములోనే సాధ్యమని నేను గమనించితిని. ఈ జమాఅత్ తమ సభ్యులైన పిల్లలకు, వృద్ధులకు, యువకులకు, మహిళలకు అందరికి అన్ని రకాలుగా క్రమశిక్షణను నేర్పించినది. బాల్యం నుండే వారికి జల్సా సాలాన కార్యక్రమాలను గూర్చి తర్ఫీద్ నివ్వడం ప్రారంభించినది. అహ్మదియ్య జమాఅత్ ఇస్లాంను ప్రపంచానికి తెలుపుచున్న తీరు, తమ సభ్యులను సంస్కరించుచున్న పద్ధతి వలన అతిత్వరలో ప్రపంచము ఇస్లాం అహ్మదియ్యత్‌లో ప్రవేశించునని, అహ్మదియ్యత్‌యే ప్రపంచములో అతి పెద్ద ధర్మముగా ఏర్పడుతుందని ఈ సందర్భముగా నేను చెప్పగలను. ( అహ్మదియ్యత్ ధర్మము కాదు. ఇస్లాం ధర్మమే ప్రపంచములో అతి పెద్ద ధర్మముగా నిలుచును. అది కూడ అహ్మదియ్య జమాఅత్ ద్వారా మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా మరల పున:ప్రారంభించబడును.) మరల వారిట్లనిరి: జమాఅత్ అహ్మదియ్య ప్రపంచమునకు బోధించు బోధనలకు పూర్తి ఆచరణాత్మక రూపం ఈ జల్సాలో పాల్గొన్న వారికి కనిపిస్తుంది. ఈ సభకు చెందిన చాలా మధురమైన జ్ఞాపకాలతో నేను లండన్ నుండి నా స్వదేశానికి తిరిగి వెళుచున్నాను. నా దృష్టిలో ఈ క్షణాలు వర్ణణాతీతం.

బెనిన్ మరో అతిథి చీన్‌వాను పాస్కల్ బెనిన్‌లో ప్లానింగ్ డెవలెప్‌మెంట్ మంత్రిత్వములో ఉన్నత పదవిని అలంకరించుచున్నారు. ఇట్లనిరి. నేను చాలా సమావేశములను చూశాను. వాటిలో పాల్గొన్నాను. కాని మీ సభ వంటి క్రమశిక్షణ గల, విజయవంతమైన సభను ఎక్కడ చూడలేదు. ఈ సభలో సేవలందించుచున్న సేవకులందరు తమ బాధ్యతల పట్ల మంచి అవగాహన కలిగివుండి తమ విధులను ఉత్తమ రీతిలో నిర్వర్తించుచుండిరి. 40 వేల మందికి ఆహారము వడ్డించుట ఆశ్చర్యకరమైన విషయము. కాని ఇక్కడ వంటలు వండువారు, వంటలను వడ్డించు వారు అందరు సేవకులే కావడం అన్నిటికంటే గొప్ప, నమ్మదగని విషయము. ప్రపంచమంతటా ఇటువంటి స్ఫూర్తితో పనిచేసినచో ప్రపంచము నుండి యుద్ధము, వివాదములు అంతమగును, మానవజాతి సమస్యలు సమసిపోవునని నేను నమ్మకముతో చెప్పగలను. అహ్మదియ్య జమాఅత్‌లోని బాలలు, పెద్దలు, యువకులు, వృద్ధులు, స్త్రీలు అందరు క్రమశిక్షణ, నాగరికత కలిగివున్నందున నేను ఈ సంస్థను పొగడక వుండలేను.

హేటి అధ్యక్షుల ప్రతినిధి జోజఫ్ పీరే గారిట్లనిరి. నా జీవితములో ఈ సభ ఒక మంచి అనుభవము. దీనిని నేనెన్నడు విస్మరించలేను. సేవకుల సాటిలేని ప్రవర్తనలు నా కనులు తెరిపించెను. ఇస్లాం గురించి నా అభిప్రాయములను ఒక్కసారిగా మొత్తం మార్చి వేసెను.

ఆయురికోస్ట్ సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి తూరే అలీ గారు కూడ వచ్చిరి. వీరు ఆయురికోస్ట్ నేషనల్ కాన్‌స్టిట్యూషన్ కౌన్సిల్ అడ్వైజర్‌గా కూడ కొనసాగుచున్నారు. వారిట్లనిరి. నేను ముస్లింను. గత 20 సంవత్సరముల నుండి ఇస్లామీయ వర్గముల మతపరమైన కార్యక్రమాలలో పాల్గొను అవకాశము నాకు లభించుచున్నది. కాని ఈ సభలోని మూడు రోజులలో నాకు లభించిన ఇస్లాం జ్ఞానము ఆ 20 సంవత్సరములలో నాకు లభించలేదు. ఈ మూడు రోజులలో ఆధ్యాత్మికంగా నేను సాధించిన ప్రగతి ఆ 20 సంవత్సరములలో సాధించలేదు. అహ్మదియేతర విద్యావంతుల వద్ద ఏమియును లేదు. ఇస్లాం గురించి నిజమైన జ్ఞానము ఎవరైనా పొందదలచినచో వారు అహ్మదియ్య జమాఅత్‌ను మాత్రమే సంప్రదించగలరు. మరల ఇట్లనిరి. జల్సాలో సేవకులు చేయుచున్న డ్యూటీల ద్వారానే వారికి ఖిలాఫత్ పట్ల ఎంతటి గౌరవం, అభిమానం గలవో తెలుస్తున్నవి. ఆ అభిమానం వలనే వారు తమ ఖలీఫాను పరిపూర్ణముగా అనుసరిస్తుంటారు. పరస్పరం ఎంతో ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తారు. ఈ అభిమానంలో ఐకమత్యం, ఏకత్వం గలదు. అందువలనే వారు వాస్తవరూపంలో ఇస్లాంకు సేవ చేయుచున్నారు. ఇతర ముస్లిం వర్గీయులకు ఇలాంటి మార్గదర్శకుడు లేడు. కావున వారిలో ఇలాంటి ఐక్యత కూడ కనబడదు. రాబోవు జల్సాలలో కూడ నేను పాల్గొనుటకు ప్రయత్నించెదను. కేవలం నేనే గాకుండా వచ్చే సంవత్సరం నా శ్రీమతిని కూడ తీసుకువచ్చెదను.

మరల బెలీజ్ నుండి వచ్చిన ఒక పాత్రికేయురాలు సహెర్ వాస్‌కీజ్ గారు ఇట్లనిరి. నేను మియామి నుండి లండన్ రావడానికి విమాన ప్రయాణం ప్రారంభించగానే నా మనస్సులో భయం, ఆందోళన, భీతితో కూడిన అనేక ఆలోచనలు కదిలాడాయి. ఈ ఆలోచనలు నేను ఏడు గంటల పాటు విమానంలో ప్రయాణించి నందుకు నాలో కలుగలేదు. నేను రాబోవు మూడు ముసల్మానులతో గడుపవలసి వస్తుందని ఊహించినందుకు ఈ ఆలోచనలు కలిగాయి. ప్రపంచములో నెలకొన్న ఉగ్రవాద కార్యకలాపాలకు కొందరు ముసల్మానులే బాధ్యులు. ఇకపై నేను తిరిగి వెళ్ళలేనను ఆలోచనలు కూడ నాలో కదిలాడాయి. విమానంలో ప్రయాణం ప్రారంభమైనది. కావున నేను ఆ పరిస్థితిని ఎదుర్కొవలసి ఉన్నది. అందుకే ఏ ఉగ్రదాడులకు నేను గురి కాకూడదని నేను ప్రార్థనలు చేయడం ప్రారంభించాను. కాని మీరు చూస్తున్నారు. నేను ఎలాంటి దాడికి గురి కాలేదు. పైగా నేను ఊహించినదానికి భిన్నముగా ఇక్కడ జరగడం వాస్తవం. ఇక్కడ నన్ను ఒక రాకుమారి లాగా చూసుకోవడం జరిగింది. జల్సాసాలాన ప్రభావం నిజానికి నా జీవితంలో మరిచిపోలేని ఒక అద్భుత ప్రభావంను చూపింది. నేను అనేకులను కలిసాను, కాని నాకు అహ్మదీయుల వలే సానుభూతి గలవారు ఎక్కడ కనిపించలేదు. నేను ఒక శ్రేష్ఠమైన, ఉత్తమమైన జమాఅత్‌ను గూర్చి తెలుసుకోగలిగాను. ఇక్కడ వినయ విధేయతలతో కూడిన ఉన్నత ప్రామాణికాలను వీక్షించు అదృష్టం నాకు లభించింది. ప్రతి రోజు ఒక అద్భుతమైన రోజు. ఇక్కడి నుండి నేను చాలా జ్ఞాపకాలను, మిత్రుల అభిమానంను గుర్తుగా తీసుకవెళ్ళుచున్నాను. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను నా జీవితంలో మరవలేని ఇదొక మధుర జ్ఞాపకం.

మరల బెలీజ్ నగరపు మేయర్ బెర్‌నెడ్ జోసెఫ్ గారు ఇట్లనిరి. నేను మొదటి సారిగా జల్సా సాలానలో పాల్గొన్నాను. ఎంతో ఆనందకరముగా, చూడముచ్చటగా ఉన్నది. ఈ మూడు రోజులు నేను అహ్మదీయుల సోదరభావంతో, ప్రేమానురాగాలతో, మానవత్వభరిత సేవలకు చాలా ప్రభావితున్ని అయినాను. అనేక సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్న ఒక దేశము నుండి నేను ఇక్కడికి వచ్చాను. ఒక మేయర్‌గా నేను తీసుకున్న నిర్ణయమేమనగా మా దేశం బెలీజ్‌లోని సమస్యలను దూరం చేసుకోవడం కోసం మా ప్రాంతములో ఉన్న అహ్మదియ్య జమాఅత్‌తో సంప్రదింపులు జరుపవలసి ఉండును. నేను ఇక్కడి నుండి చాలా మంచి జ్ఞాపకాలను నా వెంట తీసుకొని వెళ్ళుచున్నాను. ఈ మూడు రోజులలో నాకు పరిచయమైన మిత్రుల జ్ఞాపకాలను కూడ నా వెంట తీసుక వెళ్ళుచున్నాను. బస చేయు ప్రాంతము, ప్రయాణ సౌకర్యాలు మొ॥ ఏర్పాట్లన్నియు చాలా భాగా ఏర్పాటు చేయడం జరిగింది. కారు డ్రైవర్సు, విమానాశ్రయంలో స్వాగతం పలుకుటకు ఎదురుచుస్తున్న సేవకులు, జల్సా సమయంలో మంచి నీళ్ళు అందించే చిన్న పిల్లలు. పార్కింగ్ చేయించు సేవకులు, వంటలు వండేవారు, తెర వెనుక నుండి కార్యకాలపాలు కొనసాగించిన సేవకులు అందరు ఈ జల్సాను ఒక జ్ఞాపకార్థకముగా నిర్వహించారు.

మరల ఇటలీ నుండి వచ్చిన ఒక ప్రొఫేసర్ జెస్టో లకుంజా బలాడ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. వీరు గతంలో క్యాథలిక్ మిష్నరీ ఫాద్రిగా మరియు గత పోప్ యొక్క మంత్రిగా కూడ వ్యవహరించారు. వారిట్లనిరి. నేను ఈ జల్సాలో మూడు విషయాలను ప్రత్యేకించి నేర్చుకున్నాను. ఒకటి వివిధ జాతులకు చెందిన వారందరు ఇలా ప్రేమానురాగాలతో కలసి మెలసి ఉండడం. ఎలాంటి ముఖచాటు తనం లేకుండా ఉండడం ఇదెంతో ఆశ్చర్యమును కల్గిస్తుంది. ప్రపంచములో నేను ఇలాంటి దృశ్యాన్ని ఎక్కడ చూడలేదు. రెండవది ఈ జల్సాలో నాకు ఎంతో మనశ్శాంతి లభించింది. ఎలాంటి కలతలు కలుగలేదు. మూడవది ఖలీఫగారి ప్రసంగాలు తమలో ఎంతో స్పష్టమైన ఒక సందేశాన్ని కల్గి ఉన్నాయి. అందులో మనకు ప్రయోజనం చేకూర్చు ఎన్నో ఆచరణాత్మక విషయాలు గలవు.

మరల ఫలఫ్పాయిన్ నుండి వచ్చిన ఒక మహిళ అతిథి ఎలీనా లోబన్ గారు, ప్రస్తుతం వారు అరబ్ న్యూస్ చానల్లో పని చేయుచున్నారు. గత సంవత్సరం వీరు మెనీలా బుల్టన్ పాత్రికేయురాలిగా జల్సాలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం వీరు రెండవసారి తమ స్వీయ ఖర్చులతో జల్సాలో పాల్గొన్నారు. వారిట్లనిరి. నేను రెండవసారి జల్సా సాలానలో పాల్గొన్నాను. ప్రతి సంవత్సరము జల్సా సాలాన ఏర్పాట్లు మరియు ఇతర అంశాలను నన్ను పదే పదే ప్రభావితం చేస్తున్నాయి. అదే విధముగా ప్రజల విశ్వాసాన్ని చూసి, ప్రత్యేకించి వివిధ జాతులకు చెందిన ప్రజలు జల్సాలో పాల్గొని ఎంతగా కలసిమెలసి పోతారనగా వారిని గుర్తుపట్టడం చాలా కష్టతరమవుతుంది మొ।।వాటిని చూసి మనస్సు ఆనందంతో పరువళ్ళు త్రొక్కుతుంది. ఇదే పరస్పర సోదరభావంనకు, అభిమానంనకు ఒక స్వచ్ఛమైన నిదర్శనము. మీ సందేశానికి ఒక ఆచరణాత్మక నిదర్శనముగా నిలుస్తుంది. ఇది ఎంతగా ప్రభావితం చేస్తుందనగా ఒక ఉపన్యాసం కన్న ఎక్కువగా, ఎక్కువ కాలం వరకు ప్రభావితం చేస్తుంది. జల్సాలో పాల్గొన్న వారందరు ఈ ప్రేమాభిమానాలతో కూడిన వాతవరణంను తమ తమ ప్రాంతాలకు తీసుకవెళ్ళుతారని నేను భావిస్తున్నాను. వివిధ దేశాల నుండి పాల్గొన్న వారందరు కూడ ఈ జల్సా నుండి తప్పకుండా ప్రయోజనం పొందుతారని నేను భావిస్తున్నాను. నా దృష్టిలో ప్రజలు అధిక సంఖ్యలో అహ్మదియ్య జమాఅత్ యొక్క జల్సాలో పాల్గొనవలెను. ఫలితముగా వారందరికి కూడ ప్రేమానురాగాలు, ఆధరాభిమానాలు అనగా ఏమిటో తెలుస్తాయి. ఇస్లాం స్వచ్ఛమైన వాస్తవమైన రూపురేఖలు కూడ వారికి తెలుస్తుంది.

జాపాన్ నుండి వచ్చిన బృందములో ఒక మహిళ యూకెకోకోండూ గారు నేను మహిళలను ఉద్యేశించి ప్రసంగించిన ప్రసంగమును గూర్చిఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపదేశముల రక్షణ, నీడన అహ్మదియ్యత్ అభివృద్ధి చెందుచున్నదని స్త్రీలనుద్దేశించి నేను చేసిన ప్రసంగముతో తెలుస్తున్నది. కుటంబములను కలుపుట, యంత్రముల ప్రపంచము నుండి బయటికి తీయుట నేటి అవసరము. నేటి కాలంలో ధార్మికత నుండి ప్రజలు దూరమవుచున్నారు. కాని అహ్మదియ్య జమాఅత్ సభ్యులలో ధార్మిక సేవా స్ఫూర్తి, ప్రేరణ ఏ కారణము వలన గలదని మేము ఆలోచించుచుంటిమి. ఈ ప్రశ్న మా మెదడులో తిరుగుచుండెను. కాని సభ మొదటి రోజే ప్రార్థన (దుఅ)లో పాల్గొని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపదేశములను విని దుఅ శక్తియే అహ్మదియ్య జమాఅత్ మరియు ఇతర ప్రపంచీకులలో ప్రత్యేకత కలిగించుచున్నదని మేము నమ్మితిమి. సభలో పదే పదే దుఅ చేసే అవకాశము లభించెను. దుఅ తరువాత మా మనసులు కూడ తేలికైనట్లు, మా ఆత్మకు కూడ ఒక ఉపశమనం లభించినట్లు మేము భావించితిమి. మరల వారిట్లనిరి: జల్సా సమయంలో వాతవరణం వేడిగా ఉండెను. కాని ప్రజలు ఎండ వలన అలసిపోవడంను మేము ఎక్కడ చూడలేదు. సేవకుల ముఖాలలో చిరునవ్వు కనువిందు చేసేది. భోజన సమయంలో విధివిధానాలు అమోఘం. మంచి నీళ్ళు త్రాపించే పిల్లల నుండి బాత్రూంలు శుభ్రం చేయు సేవకులందరు మనస్పూర్తిగా సేవలందించడంను మేము చూసాము. నేను వారిని ఆశ్చర్యముతో చూసేదానిని, ప్రజలకు విశ్రాంతి కల్పించుటకు తమ విశ్రాంతులను త్యాగం చేసిన వీరందరితో అల్లాహ్ తాలా సంతృప్తి చెందాలని వారి కోసం దుఅ చేసేదానిని.

గ్వాదేలూప్ నుండి వచ్చిన ఒక నూతన అహ్మదీయుడు ప్యాట్రిక్ మేయూకో గారిట్లనిరి. ఇలాంటి కార్యక్రమమును నేను నా జీవితంలో ఎక్కడ చూడలేదు. కార్యక్రమాలు సమయానుకూలంగా ప్రారంభకావడం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. నేటి ప్రపంచ అవసరాలకు అనుగుణముగా ఉపన్యాసములు గలవు. ప్రత్యేకించి నా కొరకు ఇవి ఎంతో ప్రయోజనకరం. జల్సా ఏర్పాట్లన్నియు ఒక మిషన్ వలే కొనసాగుచుండెను. దాని ప్రతి భాగం తన తన స్థానంలో ఉండి తన పనిని తాను చేసుకపోతున్నట్లు సేవకులు కూడ అందరు కలసి మెలసి మిషన్ వలే తమ తమ పనులు చేసుకుంటూ వెళ్ళుచున్నారు. ప్రతి సేవకుడు తన పని ద్వారా ఒక నైపుణ్యం గలవాడిగా గుర్తింపు పొందాడు. జల్సాలో ప్రదర్శించబడిన ప్రదర్శనలన్నియు ఎంతో లాభధాయకమైనవి. ప్రత్యేకించి ఆర్కేయు మరియు చిత్ర పటముల శాల, రివ్యూయు ఆఫ్ రిలీజియన్స్ నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. ఈ ప్రదర్శనలు నాకు చాలా భాగ నచ్చాయి. అవి అహ్మదియ్యత్ను గూర్చి నాకు ఎన్నో విషయాలను తెలిపాయి. ఈ జల్సాలో పాల్గొన్నందుకు మరియు ఇంతటి శుభప్రదమైన జమాఅత్తో నన్ను అనుసంధానం చేసినందుకు నేను అల్లాహ్ తాలాకు మిక్కిలి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఒక లోపంను గూర్చి కూడ వారు మనకు గుర్తుచేసిరి. ఇంతటి శుభప్రదమైన ఈ జల్సా ప్రత్యేకతలు ఒక ఎత్తుకాగా, నా తెలిసినంత వరకు ఆంగ్లమునకు భిన్నముగా ఫ్రెంచ్ భాషలో కార్యక్రమాల నిర్వహణలో కొంచం వెనుకపాటు తనం కనిపించినది.

ఫ్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. నిర్వహించదలచినచో ఫ్రెంచ్ కార్యక్రమాలను నిర్వహించగలరు. లేదా కొనసాగుచున్న కార్యక్రమాలనే అనువాదం చేసి వినిపించగలరు. మన లోటుపాట్లు కూడ మనకు వెంట వెంటనే తెలియడం ఇది కూడ ఒక అదృష్టమే.

జాపాన్ నుండి వచ్చిన మరో అతిథి యూశిదా గారు బౌద్ధ మతములో ప్రధాన బోధకులుగా యున్నారు. మనకొక దేవుడున్నాడు, అతన్ని ఆరాధించినచో హృదయములు తృప్తి పడును, పాపములు చెరిగిపోవును, మానవ విభేదములన్నిటిని అంతము చేసి ఏకము కావలసినచో కావచ్చునని బైఅత్ వేడుకను చూచి మేము భావించితిమి. ఇంకా ఇట్లనిరి. బైఅత్ వేడుకలో పాల్గొనినందున అనుకోకుండానే మేము కన్నీరు పర్యంతమైతిమి. తద్వారా మేము కూడ సజ్దా చేసితిమి. యదార్థముగనే మా పాపములు చెరిగిపోయినవని మేము భావించితిమి.

ఇండోనేషియా నుండి వచ్చిన ఒక స్కాలర్ మరియు ప్రొఫేసర్ ముహమ్మద్ గారు ఇట్లనిరి. జల్సా సాలాన నిర్వాహణ అత్యంత ఆశ్చర్యకర కార్యక్రమము. ఈ జల్సాలో వివిధ దేశాల నుండి ప్రజలు పాల్గొన్నారు. చూడడానికి ప్రపంచమంత ఇక్కడే ఏకమైనట్లు, ఒకే సమాజంగా మారినట్లు కనిపించసాగెను. ఈ జమాఅత్లో సేవకులు సేవలందించినట్లుగా మరెక్కడ కూడ సేవలందించడంను నేను చూడలేదు. అహ్మదియ్య జమాఅత్ అన్ని రంగాలలో సేవలందించు జమాఅత్ అని విశ్వసించుటకు ఇదొక నిదర్శనం. జల్సా సమయంలో వివిధ రకాల వ్యక్తులను కలుసుకొను అవకాశం దక్కినది. అందులో పెద్ద పెద్ద ప్రముఖులు కూడ గలరు. నలువైపుల నుండి ఇస్లాం సోధరభావం ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. నలువైపుల శాంతి సామరస్యాలతో కూడిన సందేశం వ్యాపించసాగెను. అతిథి మర్యాధలు వర్ణణాతీతం. సేవకులు అతిథులను చాలా భాగ గౌరవించేవారు. ఎంతో ఉత్సాహంతో కలసిమెలసి పోయేవారు. మేము మా ఇంట్లో ఉన్నట్లుగా భావించేవారము. జల్సాసాలాన ఉపన్యాసాలు ప్రతి ఒక్కరికి సులువుగా అర్థమవుచుండెను. నా దృష్టిలో ఇలాంటి జల్సాలను ఇండోనేషియాలో కూడ నిర్వహించినచో, అందులో వర్తమాన ఖలీఫాగారు పాల్గొన్నచో మేము ఎంతో గౌరవముగా భావించేవారము.

ఒకవేళ అక్కడ జల్సాలు ఏర్పాటు చేయదలచినచో ఏర్పాటు చేయండి. అక్కడ ముస్లింలు అహ్మదియ్య జమాఅత్పై అనేక విధాలుగా దౌర్జన్యం చేస్తూ శత్రుత్వంలో పెరిగిపోవుచున్నారు.

ఇండోనేషియా నుండి వచ్చిన ఒక అతిథురాలు ముస్లిం మహిళల ఒక సంస్థకు నాయకురాలిగా వున్నారు. వారిట్లనిరి. నేను జమాఅత్ అహ్మదియ్యకు చెందిన ఎన్నో పుస్తకాలను చదివినాను. ఫలితముగా జమాఅత్ను గూర్చి చాలా విషయాలను నేను తెలుసుకోగలిగాను. కాని జల్సాలో పాల్గొని నా చేవులతో నేను స్వయముగా వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను విన్న తరువాత నేను చాలా ప్రభావితురాలినైనాను. వాస్తవానికి జమాఅత్ అహ్మదియ్య విద్యావంతులు విజ్ఞావంతులేగాకా ఆచరణాత్మకులు కూడ. ప్రజలు ఎంతో శ్రద్ధతో ఖలీఫా గారి ప్రసంగాలను ఆలకించారు. ఈ దృశ్యాలన్ని చూసిన తరువాత నేను చాలా ఆశ్చర్యమునకు గురి అయ్యాను. అహ్మదియ్య జమాఅత్ అవిశ్వాసము, దుర్మార్గములో పడియున్నదని, ఇతరులను కూడ మోసము

చేయుచున్నాదని ప్రజలంటారు. కాని వాస్తవానికి వీరే నిజమైన ముస్లిములు. నమాజులు కర్తవ్యముగా సలుపుతారు. దైవ హక్కులు, ప్రజా హక్కులు కూడ ఎంతో గొప్పగా చెల్లించుచున్నారు. పరస్పరం గౌరవించుకుంటారు. ప్రతి సారి మాట్లాడే కంటే ముందు అస్సలాము అలైకుమ్ అంటారు. ప్రతి కార్యక్రమములో ఎంతో క్రమశిక్షణ, విధేయతతో నడుచుకుంటారు. ప్రతి సేవకుడు తన బాధ్యతను తఅవును అలల్ భిర్రి వతఖ్వా కు అనుసారముగా నడుచుకోసాగెను. ఈ వాతవరణమును చూసి నేను చాలా ప్రభావితురాలినైనాను. ఇవన్నియు ఈ యుగ ఇమాం మరియు ఖిలాఫత్ యొక్క శుభముల ఫలితాలు. వీరు అహ్మదీయులు కారు.

ఇండోనేషియాకు చెందిన మరొాక అహ్మదియేతర స్కాలర్ ఒక విశ్వవిద్యాలయములో తత్వజ్ఞానపు శాఖకు అధ్యక్షులుగా పనిచేయుచున్నారు. వారిట్లనిరి. నేను మొదటిసారిగా ఇలాంటి ఒక సమావేశమును చూశాను. ఇందులో అన్ని అంశాలలో, అన్ని కోణాలలో కేవలం ఆధ్యాత్మికతకే ప్రాధాన్యత నివ్వడం జరిగింది. నేను ఈ జల్సాను ఒక అద్భుతమైన జల్సాగా పేర్కొనదలిచాను. ఎందుకనగా ఈ జల్సాలో ప్రపంచ ప్రజలందరు ఖలీఫా చుట్టూ దీపపు పురుగుల వలె చుట్టూ ముట్టారు. నేను ఒక ఇండోనేషన్ ప్రజానీకుడిగా ఖలీఫతుల్ మసీహ్ ప్రయత్నములను స్మరించెదను. వీరు ప్రపంచ ప్రజలందరిని ఒకే చోట ఏకం చేసి సోదరభావంను నెలకొల్పారు.

వాస్తవానికి ఏ లక్ష్య సాధన కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారో ఆ లక్ష్యంను ఖిలాఫత్ ముందుకు తీసుకవెళు ్చున్నది. ఈ యుగ ఇమాంను, మహ్దిని విశ్వసించు భాగ్యం అతనికి అల్లాహ్ తాలా కల్పించుగాకా!.

మరల వారిట్లనిరి. ఇదే స్వచ్ఛమైన ఇస్లాం, ఇదే స్వచ్ఛమైన సోదరభావం. అహ్మదియ్య జమాఅత్ ఒక అంతర్జాతీయ సంస్థ. తీనికి ఉ దాహరణ ఎక్కడ మనకు కనిపించదు. అహ్మదియ్య జమాఅత్ నినాదము (మోటో) చాలా గొప్పగా వున్నది. ప్రతి హృదయములో శిల వలె నాటుకుపోవునని అభిప్రాయపడిరి. ఖలీఫ గారి ప్రసంగములన్నియు పవిత్ర ఖుర్ఆన్, అహదీస్ మరియు ప్రవక్త సాంప్రదాయములకు అనుగుణముగా ఎంతో స్పష్టముగా ఇస్లాం బోధనలను బోధించారు. జల్సా సాలాన కేవలం మూడు రోజులకే పరిమితమైనను శుభముల ప్రకారము ఈ మూడు రోజులు చాలా మనోరంజకమును కల్గించాయి. ఇందుకు మేము మీకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

గనీకనాకరిలోని ఒక రాష్ట్ర (మహిళా) గవర్నర్ సారంగ్ బేక్ కుమారా ఇట్లనిరి. ఇలాంటి మరియు ఇంతకన్న ఉత్తమమైన కార్యక్రమమును గతంలో నేను ఎక్కడ చూడలేదు. అన్ని దేశాల నుండి వివిధ జాతులకు , రంగులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదొాక చూడచక్కని ఇస్లాం ఆదర్శంనకు ఉదాహరణ. అమితమైన ప్రేమాభిమానాలు అసాధారణమైన రీతిలో కేవలం పదాలలోనే గాకుండా ఆచరణాత్మకముగా కనువిందు చేయసాగాయి. దీనిని అస్వాదించసాగడం కూడ జరిగింది. మాకు అవసరమున్న ప్రతి వస్తువు అన్ని సమయాలలో అందుబాటులో గలవు. అన్ని ఉపన్యాసాలను విను అదృష్టం నాకు లభించింది. అవన్నియు నేటి సమయానుకూలతను దృష్టిలో ఉంచుకొనియే సిద్దం చేశారని అర్థమవుచున్నది. ప్రత్యేకించి అహ్మదియ్య జమాఅత్ ఇమాం ప్రసంగములు అసాధారణముగా గలవు. జుమా ప్రసంగంలో వారు అతిథులకు, ఆతిథ్యమిచ్చు వారిని గూర్చి మార్గదర్శకాలు చేశారు. ఒకవేళ మనము ఆ మార్గదర్శకాలను పాటించినచో అనవసరముగా తలెత్తు సమస్యలను కూడ ప్రేమానురాగాలతో పరిష్కరించు కోవచ్చును. మరల ఇట్లనిరి. ఈ మూడు రోజులలో అహ్మదియ్య జమాఅత్ ఒక క్రమశిక్షణ గల, ఒక ఇమామ్ సంజ్ఞల ప్రకారము నడుచుకొనునని జమాఅత్ అని నేను తెలుసుకోగలిగాను. ఇదే ఇస్లాం అందమైన బోధన. దీనిని అనుసరించి నేడు మనము సంఘటితం కాగలము. మా దేశములో కూడ అల్లాహ్ తఆలా శాంతిని ఏర్పాటు చేయుటకు, నిజమైన ఇస్లాం ఏర్పాటగుటకు దుఆ చేయాలని కూడ నేను మనవి చేయుచున్నాను.

హొండోరస్ నుండి వచ్చిన ఒక మనోలో జోసే ఎస్కోటో గారు ఒక టీ.వి చానల్ జర్నలిస్ట్. వారిట్లనిరి. ఒక ముసల్మాను సమావేశంలో పాల్గొనాలని నన్ను ఆహ్వానించినప్పుడు నేను అయోమయంలో పడ్డాను. ఎందుకనగా అంతర్జాతీయ స్థాయిలో ఇస్లాంను గూర్చి తక్కువ అవగాహన ఉండడం వలన ముసల్మానుల గూర్చి చెడుగా, బిన్నాభిప్రాయాలను వ్యక్తపర్చడం జరుగుతుంది. కాని ఇలాంటి భిన్నాభిప్రాయానికి కారణం కూడ అవగాహన తక్కువ ఉ ండడమేనని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. ఇస్లాం బోధనలను గూర్చి, వారి ఆచారవ్యవహారాలను గూర్చి అవగాహణ లేని నాలాంటి వారు అనేకులు గలరు. కాని నేడు అహ్మదియ్య జమాఅత్ వలన ఇస్లాంను గూర్చి చాలా విషయాలను నేర్చుకోగలిగాను. ఒక వ్యక్తి గురించి భిన్నాభిప్రాయమును కల్గి ఉండుటకు ముందు ఆ వ్యక్తిని గూర్చి తెలుసుకోవాలనే విషయం ఈ జల్సాలో పాల్గొన్నాక నాకు తెలిసింది. జల్సా సాలాన యొక్క ముఖ్యమైన సందేశం శాంతి స్థాపనతో కూడిన సందేశం. ఈ సందేశమును అన్ని రంగాల వారి వరకు చేర్చవలసిన అవసరం ఉన్నది. అదే విధముగా నన్ను గౌరవించేవారిని, నా పట్ల సానుభూతిని చూపేవారిని అనేక మందిని కలుసుకునే అవకాశము నాకు లభించింది. వీరు అతిథులందరి కొరకు తమ హృదయాలను తెరుచుకొని ఉన్నారు.

గోయిటే మాలా ఒక మహిళా పత్రికా వ్యాసకురాలు గ్లీడీజ్ రెమిజీజ్ ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ వార్షిక సభలో పాల్గొన్నందున నాకు ఎనలేని సంతోషం లభించింది. అహ్మదియ్య జమాఅత్ ముస్లింలను దగ్గరిలో నుండి చూచు అవకాశం లభించినది. ఇస్లాంను గూర్చి నాలో గల అనేక అపోహాలు తొలిగిపోయాయు. నిజమైన ఇస్లాం బోధనలు తెలిసినవి. జల్సాలో పాల్గొన్న వారందరు నాతో ఎంతో మర్యాదగా, అప్యాయత అనురాగాలతో వ్యవహరించడం నన్ను ఎంతగానో మురిపింపజేసింది. ఈ మూడు రోజులలో ఒక్క క్షణం కూడ నేను ఇంటి నుండి దూరముగా, ఒంటరిగా ఉన్నాననే ఆలోచన ఒక మహిళగా నాలో కలుగలేదు. పైగా అందుకు భిన్నముగా ఇక్కడ నేను ఎంతో సురక్షితముగా, ఇతరుల దృష్టిలో గౌరవప్రదముగా ఉన్నాననే భావన నాలో కల్గింది. పరస్పర సోదరభావము, ప్రేమానురాగాలకు ఆచారణాత్మక ఉదాహరణను చూశాను. ప్రపంచ వివిధ దేశాల ప్రజలను కలిసిన తరువాత అందరు ఒకరినొకరు అప్యాయత అనురాగాలతో కలసి మెలసి ఉన్నారని, ఒకరి పట్ల మరొకరు సానుభూతిని చూపుతున్నారని గ్రహించాను. వాస్తవానికివారు వివిధ భాషలలో సంభాషిస్తున్నప్పటికి వారి ఆచరణాత్మక ఉదాహరణ వారి భాషాభావాల అంతర్యాన్ని రూపుమాపు చేసింది. మరల ఇట్లనిరి. ఈ శాంతియుత ఇస్లామీయ సమాజముతో నేను ఎంతో ప్రభావితమైనాను. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు వాస్తవరూపంలో శాంతి, సంధిని ఆచరణాత్మకంగా ఏర్పాటు చేయుచున్నారని నేను విశ్వసించుచున్నాను.

అక్కడి నుండి ఒక టీ.వి చానల్ ఫోటోగ్రాఫర్ కూడ వచ్చారు. వారిట్లనిరి. ఇదొాక మరిచిపోని అద్భుత సన్నివేశం. సేవకుల నుండి అధికారుల వరకు అందరు సద్భావనతో, ప్రేమానురాగాలతో వ్యవహరించసాగిరి. జల్సా యొక్క ఉపన్యాసాలు, ప్రసంగాలు నా మేథస్సును చురుకుగా చేశాయి. స్వచ్ఛమైన ముసల్మానులు ఎవరు అనే విషయాన్ని మీరు ఆచరణాత్మకముగా మాకు తెలియజేసారు. 2015వ సం॥లోనే నాకు జమాఅత్‌తో పరిచయం ఏర్పడింది. కాని ఇక్కడికి వచ్చినాక తెలిసింది నేను నా ఇంట్లోనే ఉన్నానని. ఒక మానవునిగా ప్రతి వ్యక్తి ఇతరులతో గౌరవముగా, మర్యాద నడుచుకోవడం వారి బాధ్యత. నిస్సహాయులకు సహాయమందించాలి. మరల ఇట్లనిరి. మనందరం కలసి కట్టుగా ప్రేమానురాగాలతో, సోదరభావంతో ఏదేని కార్యమును చేపట్టినచో అది ఎంతో అద్భుతముగా పరిపూర్ణతకు చేరుననే గుణపాఠంను నేను ఈ జల్సా ద్వారా తెలుసుకున్నాను.

మెక్సికో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన ఒక మహిళ అల్‌జబత్ పరేరా గారిట్లనిరి. నేను బైఅత్ చేసి కేవలం ఒక సంవత్సరమే పూర్తి అయినది. సేవకులు అప్పుడప్పుడు మాత్రమే నా సంభాషణలను అర్థం చేసుకునేవారు కాదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత కేవలం భాషా వైవిధ్యాలు మాత్రమే అహ్మదీయుల పరస్పర సంబంధాలను అడ్డుకోలేవని తెలిసింది. అల్లాహ్ తాలా ప్రేమయే మనలను ఏకం చేసినది. నేను నా కుటుంబ సభ్యులతో కలసి ఉ న్నాననే భావనే నాలో కల్గుచున్నది. ఖలీఫా గారి ప్రసంగాలను విన్న తరువాత నాలో ఏ ఏ లోపాలు ఉన్నాయని నన్ను నేను పరిశీలించుకున్నాను. నేను ఒక మంచి ప్రాంతములో ఉన్నాననే భావన నాలో ఏర్పడసాగింది. అల్లాహ్ తాలా నాకు సన్మార్గమును చూపినాడు. నా విశ్వాసం ఇక్కడికి వచ్చిన తరువాత పటిష్ఠమైనట్లుగానే మా కుటుంబసభ్యులు కూడ ఇస్లాంను గూర్చి తెలుసుకోవాలని, వారి విశ్వాసం కూడ పటిష్టం కావాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

మెక్సికో నుండే క్రొత్తగా బైఅత్ చేసిన మరో మహిళ లోరాబ్రితీస్ సోవేరానోస్ గారిట్లనిరి. ఒక్కో సారి సేవకులు నా మాటను అర్థము చేసుకునేవారు కాదు. అయినను భాషా భేదము అహ్మదీయుల మధ్య సంబంధములలో ఆటంకము కాలేదు. అల్లాహ్ తఆలా ప్రేమ మమ్ములను ఒక్కటిగా చేసినది. నేను నా కుటుంబ సభ్యులతో యున్నట్లు భావించుచున్నాను. వర్తమాన ఖలీఫా ఉపన్యాములను విని నాలో ఎటువంటి లోపాలు యున్నవో నేను ఆత్మ పరిశీలన చేసుకొన్నాను. నేనిప్పుడు సరియైన స్థానములో యున్నాను, అల్లాహ్ తఆలా నాకు సరియైన మార్గము చూపినాడని నేను నమ్ముచున్నాను. నా విశ్వాసము ధృఢమైనట్లే నా కుటుంబీకులు కూడ ఇస్లాంను అర్థము చేసుకొని వారి విశ్వాసము కూడ గట్టిపడాలని నా హృదయపూర్వక కోరిక.

ముహమ్మద్ మెబాహు అజీజ్ గారు కేమరూన్ ఇట్లనిరి. నేను గత సంవత్సరము కూడ జల్సాలో పాల్గొన్నాను. గతంలో కన్న ఈ సంవత్సరము అన్ని శాఖలలో ప్రగతి సాధించారు. ట్రాన్స్‌పోర్ట్ మరియు బస చేయు ప్రాంతములు చాలా సవ్యముగా ఉన్నవి. భోజన ఏర్పాట్లను చూసినచో చాలా ఆశ్చర్యము కల్గుతుంది. ఇంత పెద్ద సంఖ్యకు కేవలం రెండు గంటలలోనే భోజనం వడ్డించి వారిని పంపివేయడం చాలా ఆశ్చర్యకరం. ఎలాంటి తగాదాలు గాని, అల్లరులు గాని ఎక్కడ జరగడంను చూడలేదు. ప్రతి ఒక్కరు సమయం ప్రకారం జల్సాకు రావడం, శ్రద్ధతో కార్యక్రమాలను ఆలకించడం ఇదొక ప్రత్యేకత. ఈ ప్రత్యేకతలు ప్రాపంచిక కార్యకలాపాలలో ఇలాంటి దృశ్యం నాకు లభించదు. యువకులు ఎంతో ఉత్సాహంతో ప్రేమానురాగాలతో సేవలందిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఎక్కడ లభించదు. ఏ జమాఅత్‌లో ఇలాంటి అంకితభావాలు గలవారు ఉంటారో ఆ జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. మరల ఇట్లనిరి. నేను వృత్తి పరంగా ఒక జర్నలిస్ట్‌ను. ఎం.టి.ఏ స్టాఫ్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది. అక్కడ కూడ చాలా మంచి భావన కల్గింది. మా అవసరాలన్నింటిని వారు తీర్చుచుండిరి. ప్రపంచములోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు చేయని ఏర్పాట్లు మా కొరకు చేయడం జరిగింది. అహ్మదియేతరుల జమాఅత్ సందేశం ఎలా చేరుతున్నది అనే విషయం నాకు నూతన అహ్మదీయుల అభిప్రాయాల ద్వారా తెలుస్తున్నది. అందరు జమాఅత్ ప్రేమానురాగాలతో కూడిని బోధనలను పొగిడారు. స్త్రీలనుద్దేశించి వర్తమాన ఖలీఫా చేసిన ప్రసంగము మా నూతన తరాలకు ఎంతో కీలకమైనది. సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలో అను విషయములన్నియు నేటి ముఖ్యమైన అవసరాలు. మనము ఈ వాతావరణము నుండి మన పిల్లలను రక్షించనిచో వారు మానవత్వము, ఇస్లాం నుండి చాలా దూరమైతారు. కనుక మనము ఈ బోధనను అనుసరించవలెను. ఇంకా ఇట్లనిరి. 'ఫహ్‌షా' అను పదమును హుజూరె అన్వర్ తమ ముగింపు ప్రసంగములో గొప్ప ప్రభావిత రూపంలో వివరించిరి. మనము వర్తమాన ఖలీఫా గారి ఈ విశ్లేషణను అర్థము చేసకున్నచో, దీనిని పాటించినచో మనము మన నూతన సంతానమునకు పవిత్ర, పరిశుభ్రమైన వాతావరణము ఇవ్వగలము. 'ఫహ్‌షా' అను పద విశ్లేషణతో నేను మేల్కొంటిని. ఇదెంత గొప్ప జ్ఞానమనగా దీనిని నేను నా జీవితములో భాగముగా చేసుకుంటాను. నేను జమాఅత్ ప్రదర్శనలను తిలకించాను. జమాఅత్ ను గూర్చిన మరికొన్ని విషయాలు నాకు తెలిసినవి. తమ చరిత్రను మరచిపోని సమాజాలు ఎల్లప్పుడు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. రివ్యూవ్యూ ఆఫ్ రిలీజియన్స్ గత వంద సంవత్సరాలుగా జమాఅత్ ప్రారంభించిన సందేశమును వ్యాపింపజేస్తుంది. నేను క్రమం తప్పకుండా ఆ పుస్తకమును పఠిస్తాను. అందులో ఎంతో విలువైన వ్యాసాలు ప్రచురితమవుతున్నాయి. అదే విధముగా హ్యూమానిటి ఫస్ట్ ద్వారా అందించు సేవలు కూడ అమోఘమయం.

ఐస్‌లాండ్ నుండి వచ్చిన బృందంలోని ఒక మహిళ అతిథురాలు ఎమీలిత ఆర్డోనోజ్ గారిట్లు తెల్పిరి. జల్సాలో పాల్గొనడం ద్వారా నా విజ్ఞానం మిక్కిలి పెరిగింది. నేను జమాఅత్ అహ్మదియ్యను చాలా భాగా అర్థం చేసుకోగలిగాను. ప్రపంచంలోని అనేకులతో కలిసాను. వారితో సంభాషించడం నిజానికి నాకు చాలా ఆనందము నిచ్చినది. నలువైపుల నుండి ప్రేమానురాగాలు, సోదర భావంతో కూడిన భావాలు ఎదురయ్యాయి. జల్సా ఉపన్యాసాలు ఎంతో అద్భుతముగా విశ్వాసభరితముగా గలవు. ప్రదర్శనశాలను వీక్షించిన తరువాత చాలా ఆనందించాను. ఆ ప్రదర్శనలో అమరుల చిత్ర పటాలను చూసినప్పుడు చాలా బాధ కల్గింది. ఎందుకనగా ఈ దౌర్జన్యమును వారు కేవలం ధార్మిక బేధాభిప్రాయాల వలనే చేసారు. మూడవ రోజు నిర్వహించిన బైఅత్ కార్యక్రమము నా మదిలో ఒక అసాధారణమైన ప్రభావంను ఏర్పర్చింది. అనేక విషయాలను, భావాలను నేను పదాలలో చెప్పాలంటే నాకు పదాలు దొరకడం లేవు.

మెసిడోనియా నుండి వచ్చిన ఒక పాత్రికేయుడు టోని అజ్‌తోవ్‌స్కీ గారు ఇట్లనిరి. జల్సాలో నేను ఖలీఫా గారి ప్రసంగాలకు అధికముగా ప్రభావితున్ని అయ్యాను. ప్రత్యేకించి పిల్లల క్రమ శిక్షణ, మరి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలనే ఆంశం, మరియు నేటి కాలంలో మొబైల్ ఏవిధముగా కుటుంబాలలో విచ్చినత్వతను తీసుకవచ్చినదనే అంశాలపై చేసిన ప్రసంగం నన్ను ఆలోచింపజేసింది. ఇదొక అంతర్జాతీయ సందేశం. ఎందుకనగా ప్రపంచములో అన్ని కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఒకవేళ ఒక కుటుంబములో కుటుంబసభ్యులు ఐక్యమత్యముగా లేకున్నచో, సభ్యుల మధ్య పరస్పరం సంబంధాలు సరిగా లేనిచో ఆ కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయి. కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వలన సమాజంలో కుటుంబంకు గల విలువలు పడిపోతాయి. బంగారు భవిష్యత్తుకు ఎలాంటి పునాదులు ఉండవు.

ఫిల్పాయిన్ నుండి జార్జ్ క్రేనూ గారు వచ్చిరి. టి.వి.ఛ్యానల్ ఎ.బి.ఎస్.సి.బిఎన్‌లో ప్రసారమ్యే ప్రఖ్యాత మార్నింగ్ షోను వీరు నడిపిస్తారు. వారిట్లనిరి. ఇంత పెద్ద సంఖ్యలో విభిన్న దేశములు, రంగులు, జాతుల ప్రజలను ఒక్క చోట చూడడం నా జీవితములో ఇది మొదటి సందర్భము. ఒక పత్రికా వ్యాసకునిగా వేలాది సభలను చూసే అవకాశము నాకు లభించినది. కాని ఎంతటి శాంతి, సహనము, క్రమశిక్షణతో వార్షిక సభ ఇంగ్లాండ్ ఏర్పాట్లు, కార్యక్రమాలు జరిగినవనగా ఇంతకు ముందు నేనెన్నడు చూడలేదు. గతము కంటే ఎక్కువ అవగాహన ఈ సభతో నాకు ఏర్పడినది. ఇది నాకొక క్రొత్త కోణమును ప్రసాదించెను. దీని వలన ఫిల్పాయిన్ సమాజము కంటే భిన్నమైన ఒక నూతన సమాజము, నాగరికతను తిలకించే అవకాశము లభించినది.

యూనాని దేశం నుండి వచ్చిన అతిథురాలు మార్సియా మంటన్జ్ గారు ఇట్లనిరి. ముప్పైఐదువేల మందిలో ఒకరిగా ఉంటూ శాంతికోసం దుఆ చేయగా లభించు అనుభవాలను పదాలలో వెల్లడించుట పూర్తిగా అసాధ్యం. జల్సా రోజులలో ప్రేమానురాగపు భావాలతో ప్రతి ఒక్కరు పలుకరించేవారు. ఇది చాలా ప్రభావితం గొల్పు అంశం. ఈ ఘటన నా నమ్మకాన్ని మిక్కిలి ఉన్నత స్థాయికి చేర్చినది. మన మధ్యలో బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి ప్రపంచ శాంతి కోసం మానవుడు మత సామరస్యంతో ఇతరులను స్వీకరిస్తూ ఒక నూతన ప్రపంచములోకి అడుగుపెట్టడం ఎంతో ధైర్యంతో కూడుకున్న పని. దీని ఫలితముగా మన మానవత్వం ఈ ఉన్నత ప్రమాణికమును తప్పక చేరుతుందని భావించవచును.

కెనడా నుండి ఎండీజన్స్ అనే బృందము కూడ పాల్గొనెను. వీరు ఫస్ట్ నేషన్ యూత్ సభ్యులుగా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. వారు తమ





తలపై తమ ఆచారము మేరకు పెద్ద కిరీటంలను ధరించినారు. వారి మూడు వర్గముల ప్రముఖులు, ఒక యువకుల నాయకుడు కూడ పాల్గొనెను. వారి యూత్ లీడర్ మెక్స్ ఫెండే ఇట్లనిరి. ఖుద్దామ్‌ల ఉచిత సేవలు మమ్ములను చాలా ప్రభావితం చేసెను. మేము తిరిగి వెళ్ళిన తరువాత అహ్మదీ యూత్ మరియు ఫస్ట్ నేషన్ యూత్‌తో కలిసి ఉమ్మడి కార్యక్రమాలు త్వరలోనే నిర్వహిస్తాము. అహ్మదీ యువకులలో గల క్రమశిక్షణను మేము ఇతర ఏ జాతిలో చూడలేదు. వీరు ఎంతో ప్రావీణ్యతతో సేవలందిస్తున్నారు. వీరికి సాటి మరెవ్వరు రారు.

ఖుద్దాములు ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ పొగడ్త వారిని అధికముగా సేవలు చేయుటకు అనుకూలించాలి.

వీరి ఒక ప్రముఖుడు రోగ్రేడ్ మ్యాన్ ఇట్లనిరి. సిగరేట్ త్రాగే అలవాటు నాకు చాలా అధికముగా యుండెను. మేము పొగాకును అధికముగా వాడుతుంటాము. వాస్తవానికి పొగాకు , సిగరేట్ వంటి వాటిని మా తెగలు వారు వాడుతుంటారు. ఫస్ట్ నేషన్ ప్రజలు పొగాకు వాడకంను తమ ఆధ్యాత్మిక ప్రగతికి మూలముగా భావిస్తుంటారు. కాని జల్సా సాలాన సందర్భములో సిగరేట్ త్రాగకూడదని వర్తమాన ఖలీఫా జమాఅత్ సభ్యులకు సూచించినప్పుడు నేను సభ జరుగుచున్న రోజులలో సిగరేట్ త్రాగనని ప్రతిజ్ఞ చేసితినని వారు తెలిపిరి. అనంతరం వారు తమ ప్రతిజ్ఞను పాటించిరి కూడ.

కావున ఇది అహ్మదియులకు కూడ గుణపాఠంగా మారాలి. ఒకరు నాకు ఈ విషయాన్ని కూడ తెలిపారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే విమానాలలో కూడ సిగరేట్ త్రాగకూడదనే నిబంధన ఉంటుంది. విమాన యానంలో సిగరేట్ త్రాగలేరు. ఆసమయంలో సహనం పాటించినప్పుడు జల్సా సమయంలో సహనం పాటించినచో పుణ్యము లభించును కదా?.

మరల వారిట్లనిరి: వర్తమాన ఖలీఫా ప్రసంగము విన్న తరువాత మీరు మీ ప్రసంగములో చెప్పినట్లు ప్రేమించుట, శాంతిని వ్యాపింపజేయుట, మానవజాతితో సానుభూతి ప్రదర్శించుటయే అయినచో నేను ఒక అహ్మదీ ముస్లిం అగుటను తప్పక ఇష్టపడతాను. మరల వారిట్లనిరి. మేము ఏదేని వాగ్దానము చేయుటకు ముందు మా పూర్వీకులను సంప్రదించెదము. ఎందుకనగా వీరు తమ సాంప్రదాయములను కూడ కాపాడుకుంటూ వస్తున్నారు.

ఫస్ట్ నేషన్ బృందంకు చెందిన మరొక ముఖ్యులు ఇట్లనిరి. ఇక్కడ మాకు లభించిన గౌరవ మర్యాదలు కొన్ని శతబ్దాలకు పూర్వం బోధించబడిన మా బోధనలకు అనుగుణముగానే ఉన్నాయి. ఉదాహరణకు మనము పరస్పరం ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉంటాము. మన అవసరాలన్ని తీర్చబడ్డాయి. మరల ఇట్లనిరి. ముసల్మానులను గూర్చి అమెరికా వాళ్ళు ఒక అభిప్రాయమును కల్గి ఉన్నచో కెనడా వారు మరొక అభిప్రాయము కల్గి ఉన్నారు. కాని చాలా విచారకరమైన విషయమేమనగా మన ముస్లిం సమాజీకులలోనే కొందరు ముసల్మానుల పట్ల సదుద్దేశమును కల్గి లేరు. కాని మనమే స్వయముగా మనవారి శత్రువులమని మూయికు ఇప్పుడే అర్థమైనది. మరల వారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్‌లో నేను చూచినదేమనగా వీరు పరస్పరం జగడమాడరు, ఒకరు మరొకరితో వాదించరు, ఒకరు మరొకరికి వ్యతిరేకంగా మాట్లాడరు.

ఇలాంటి ఉన్నత ప్రవర్తనలే ఇతరులను ప్రభావితం చేస్తుంటాయి.

స్పేయిన్ బృందములో పాల్గొన్న ఏమిలో లోఫజ్ గారిట్లు తెల్పిరి. నేను మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నాను. జమాఅత్ అహ్మదియ్యతో నాకు చాలా దగ్గరి అనుబంధము గలదు. జల్సా ఎంతో మధురానుభూతిని కల్పించింది. ఇతరుల హక్కులను చెల్లించు విషయము, ఇతరులను గౌరవించవలెను, శాంతి స్థాపనకు కృషి చేయవలెనను సందేశములు ఇందులో గలవు. అదే విధముగా ఇతర ధర్మాలను , వారి పెద్దలను గౌరవించాలి అనే ఒక అద్భుత సందేశమును కూడ ఇవ్వడం జరిగింది. అహ్మదీయుల ఉదాహరణ జీవం పోయువారిని తలపిస్తుంది. ఈ స్వచ్ఛతను, విశిష్టతలను ప్రతి ఒక్కరు అనుసరించినచో ఎంత భాగుండేది?.

స్పేయిన్ బృంద సభ్యులలో ఖర్తబ పత్రికలో పనిచేయుచున్న సభ్యులొకరు ఇట్లనిరి. జల్సాలో పాల్గొన్న వారందరి ప్రవర్తన ప్రామాణికమును, జమాఅత్ సభ్యుల గొప్పతనమును వర్ణించుటకు నా వద్ద పదాలు లేవు.

మరల స్పేయిన్ బృందం సభ్యులలో ఒకరిట్లనిరి. ఎంతో సూక్ష్మదృష్టితో మీ ఆచార వ్యవహారములను, సాంప్రదాయాలను అర్థము చేసుకొను అవకాశం మాకు లభించింది. ఎంతో గొప్పగా అతిథి మర్యాదలు చేసారు. ఇవియే గాకా ఉపన్యాసములు కూడ ఎంతో లాభాదాయకమైనవి.

మరల స్పేయిన్ బృందం నుండి మరొకరు ఇట్లనిరి: జల్సా సాలానలో పాల్గొనడం వలన స్వచ్ఛమైన ఇస్లాంకు ఉగ్రవాదానికి, హత్యా రాజకియాలకు ఏ విధమైన దూర సంబంధం కూడ లేదని అర్థమైనది.

జమైకా నుండి ఒక జమాఅతేతర మహిళ ఓయిడా నీస్‌బత్ గారు పాల్గొనిరి. వీరు అకౌంటెంట్, విద్యావంతురాలు. వారిట్లనిరి. నేను గత ఐదు సంవత్సరాలుగా జమాఅత్ అహ్మదియ్యతో అనుబంధమును కల్గి ఉన్నాను. ఈ కాలంలో జమాఅత్‌ను గూర్చిన పరిచయం, సత్సంబంధాలు చాలా భాగా ఉన్నప్పటికి ఈ జల్సాలో పాల్గొన్న తరువాతనే జమాఅత్‌ను గూర్చి చాలా విశృత స్థాయి అవగాహన పెరిగినది. పైగా ఇస్లాం పట్ల నా మదిలో కదిలాడే ఎన్నో అనుమానాలకు పరిష్కారం లభించింది. స్త్రీ పురుషులకు విడి విడిగా ఏర్పాట్లు చేయడం నాకు చాలా నచ్చినది. ( కొన్ని చోట్ల అభ్యంతరాలు చేస్తూంటారు కాని స్త్రీలకు ఇలాంటి వాతవరణమే నచ్చుతుంది) ఇలా చేయడంతో ప్రజల ఏకాగ్రత దెబ్బతినదు. అందరు కలసి మెలసి ఉండడం వలన పురుషులు మహిళలను చెడు చూపు చూస్తారనే విషయాన్ని స్వయముగా వారే అంగీకరించారు. మరల ఇట్లనిరి: స్త్రీలు, పురుషులు వేరు వేరుగా కూర్చున్నారు. ఫలితముగా ఏకాగ్రత దెబ్బతినదు. పైగా ప్రజలు ఇస్లాం, ప్రార్థనపై అధిక దృష్టి సారించగలరు. ఏదో ఒక రకంగా క్లిష్టతకు గురగుచున్న అహ్మదీ స్త్రీలు కూడ వీరి అభిప్రాయమును గ్రహించవలెను.

ఇటలీ ప్రొఫెసర్ రఫాయెలా గారు ఒక స్టడి సెంటర్‌కు డైరెక్టరుగా పని చేస్తున్నారు. వీరిట్లనిరి. బైఅత్ సందర్భమున అహ్మదీయుల విశ్వాస పరిస్థితిని ఇతరులు కూడ గుర్తించారు. నేను మనస్తత్వ శాస్త్రము (సైకాలజి) చదివినాను. ఒకరి నడవడిక, ప్రవర్తనను చూచి అతడు విశ్వాస ప్రకటనలో ఎంత వరకు సచ్చీలుడో నాకు తెలిసిపోవును. అహ్మదీయులను చూచి మీ విశ్వాస ప్రమాణికము చాలా గొప్పదని నమ్మకము కలిగినది. ఈ సంవత్సరం ఆరు లక్షలకు పై మంది బైఅత్ చేసిన విషయము వారికి తెలియగానే వారందరు జమాఅత్‌లో చేరినందుకు కృతజ్ఞతలు తెల్పినారు.

ఇటలీకి చెందినా మరొక మహిళ అతిథురాలు ప్రస్థుతం ఓరియంటల్ సంచికకు పాత్రికేయురాలిగా పని చేయుచున్నారు. ఇట్లనిరి. జల్సాలో పాల్గొనడం వలన జమాఅత్ పనులను గూర్చి కొంత అవగాహన కల్గినది. మనము ప్రపంచానికి ఇలాంటి ఒక పటిష్టమైన, శాంతియుతమైన ఇస్లాం సమాజంను గూర్చి పరిచయం చేయాలి. అహ్మదియ్య జమాఅత్ ముసల్మానుల మధ్య ఉన్నటువంటి సమన్యలను సంభాషణల ద్వారా తీర్చుటకు ప్రయత్నిస్తుంది. వీరి లక్ష్యము, కార్యక్రమాలు, సేవలు ప్రపంచానికి తప్పక తెలియజేయాలి.

బిలారేషన్ యూనివర్సిటికి చెందిన వైస్ చాన్స్‌లర్ సర్ గైస్త్రవ్ సఖి గారిట్లనిరి. నేను ధార్మిక ప్రజ్ఞాశీలి అయినప్పటికి నాకు ఇస్లాంను గూర్చి మాత్రం చాలా తక్కువ అవగాహన గలదు. జల్సా సాలానలో పాల్గొనడం వలన ఎంతో అమూల్యమైన, అపారమైన సంపదను పొందగలిగాను. ఈ జల్సా వలన నేను తెలుసుకున్న విషయమేమనగా ఇస్లాం ఒక అంతర్జాతీయ ధర్మము. ఈ పదాలు సాధారణముగా అనేకుల నోటి నుండి ఉచ్చరించబడుతుంది. అయినా కూడ ఈ విషయాన్ని ఎవరు స్వీకరించుటకు సిద్ధముగా లేరు. కొన్ని చోట్ల ఇస్లాంను గూర్చి అవగాహన చాలా తక్కువగా ఉండగా, మరి కొన్ని చోట్ల అపోహలు పెరిపోయాయి. కొన్ని చోట్ల ఇస్లాం రూపం భయంకరముగా ఉండడం వలన ఇస్లాం అంతర్జాతీయ ధర్మము అని పేర్కొన్నచో ఎవరు విశ్వసించలేక పోవుచున్నారు. కాని ఇలాంటి ఎన్నో అపోహలు, అనుమానములతో కూడిన అడ్డు గోడలను జల్సా సాలాన వాతవారణం కూలగొడుతుంది. ఇంతటి ఉత్తమమైన సమావేశాలలో పాల్గొనడం నాకిదే మొదటి సారి. ఇలా మొదటి సారిగా నాకు ముసల్మానులను గూర్చి ఇంత దగ్గరగా, శ్రద్ధతో అధ్యాయనం చేయు అవకాశం లభించింది.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

ఈ జల్సా సాలాన ఎంతో ఆకర్శనీయముగా నిలిచింది. వివిధ దేశాల ప్రతినిధులు వారి వారి సాంప్రదాయపు దుస్తువులతో ఇక్కడ ఏకమైనారు. జల్సా సాలాన ఏర్పాట్లు కూడ చూపరులను ఆశ్చర్యములో ముంతెచ్చును. రెండు వందల మందితో కూడిన సమావేశానికి తగిన ఏర్పాట్లు చేయాలంటేనే సహజముగా కష్టమవుతుంది. అలాంటిది ముప్పై ఎనమిది వేల మందికి అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడం నిజానికి ఎంతో ఆలోచించదగిన అంశం. జల్సా సాలాన ఏర్పాట్లన్నియు సక్రమముగా నిర్వహించినందుకు నేను సేవకులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

సేవకులు, సహాయకులను గూర్చి ఇక్కడ తెలియజేయు నదేమనగా, ఈ సంవత్సరము కెనడా నుండి 140 మంది యువకులు ముగింపు కార్యక్రమాలను చక్కబెట్టుటకు వచ్చిరి. వారందరు ఎంతో శ్రద్ధగా పనులు చేసినారు. యు.కే యువకులు కాకుండా వీరు కూడ పాల్గొన్నారు. వీరికి కూడ కృతజ్ఞతలు. అంతేగాకా ఈ సంవత్సరము యు.కే కు చెందిన ప్రాచార శాఖ కూడ ఒక సెమినారు మరియు ప్రశ్నోత్తరాల కార్యక్రమమును నిర్వహించింది. ఆపై ఐదు ప్రదర్శనశాలలను కూడ ఏర్పాటు చేసింది. అల్ ఖుర్‌ఆన్ ప్రదర్శన కార్యక్రమము ద్వారా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ముందుకు తీసుకరావడానికి ప్రయత్నించింది. వివిధ భాషల ఖుర్‌ఆన్ గ్రంథాలను ఆ ప్రదర్శన శాలలో అందుబాటులో ఉంచారు. అదే విధముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. హోలెండ్ రాజకీయ నాయకులు విల్డర్ చేపట్టిన సహాబాల పట్ల ద్వేషము కార్యక్రమమును పోటిగా ఈ ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది. ఎందరో ముస్లిమేతరులు, అహ్మదియేతరులు ఈ కార్యక్రమములో పాల్గొని ఉపన్యసించారు. ఒక క్రైస్తవ మహిళ కెథిరిన్ మారి రొహన్ గారిట్లనిరి. ఒక మహిళగా నేను గర్వించదగు విషయమేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలకు ఒక అరుదైన గౌరవస్థానమును కల్పించిరి. యూరప్‌లో అల్లకల్లోల పరిస్థితి అలుముకున్న సమయంలో వారు అవతరించిరి. అలాంటి సమయంలో వారు మేము మా స్త్రీలతో మర్యాదగా వ్యవహరించెదమని ప్రకటించిరి. అదే విధముగా ఒక వ్యక్తి ఒక సందర్భమున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విధముగా ప్రశ్నించిరి. నా జీవితంలో నేను అందరి కన్న ఎక్కువగా ఎవరిని గౌరవించవలెను?. అందుకు హుజూర్ (స) మీ తల్లిని అని సమాధానమిచ్చిరి. తరువాత ఎవరని అతడు మరల ప్రశ్నించగా, మీ తల్లియే అని సమాధానమిచ్చిరి. అతడు మూడవ సారి ఎవరని ప్రశ్నించగా మరల మీ తల్లియే అని సమాధానమిచ్చిరి. ఇట్లనిరి. ఈ సమాధానం నన్ను ఎంతో ప్రభావితం చేసింది.

అదే విధముగా ప్రచారా శాఖ వారి తరుపున పాల్గొన్న ఒక మహిళా అతిథురాలు లెనిట్ ఓమిలియన్ ఇట్లనిరి. ఈ సంవత్సరం మొదటి సారి వార్షిక సభలో పాల్గొను అవకాశము లభించినది. అల్లాహ్ గురించి అవగాహన తక్కువగా వున్న వ్యక్తి వార్షిక సభలో పాల్గొన్నచో సభ ముగిసినప్పుడు ఈ అంశములో అతనికి సముద్రమంత అవగాహన ఏర్పడునని నా నమ్మకము.

జల్సా కార్యక్రమాలు ప్రపంచములో అనేక విధాలుగా వ్యాప్తిచెందాయి. అందులో మీడియా ప్రత్యేక పాత్రను పోషించినది. అల్ ఇస్లాం వెబ్‌సైట్ ద్వారా కూడ ఎనమిది లక్షల అరవై రెండు వేల మంది జల్సాకార్యక్రమాలను వీక్షించారు. వీడియోలను కూడ రెండు లక్షల పద్దెనిమిది వేల మంది చూసారు. ఆన్‌లైన్ మరియు ప్రచురణ వార్త పత్రికల ద్వారా 55 పత్రికలలో కార్యక్రమాలను గూర్చి ప్రచురించడం జరిగింది. రేడియోలో 20 సార్లు వార్తలు ప్రసారమయ్యాయి. నాలుగు టీ.విచానల్స్ జల్సా వార్తలను ప్రసారం చేశారు. మొత్తం కలసి 77వార్తలు ప్రసారమయ్యాయి. వీటి ద్వారా 2 కోట్ల 60లక్షల ప్రజానికం వరకు జల్సా వార్తలు అందినాయి. జల్సా కార్యక్రమాలను ప్రసారం చేసిన ప్రముఖ టీ.వి చానల్స్‌లో బీ.బీ.సి టీ.వి. ఐ.టీ.వి. బీ.బీ.సి అరబిక్. ది ఎకానమిక్స్ పత్రిక. ది ఎక్స్‌ప్రెస్, ఇండిపెండెంట్, హపగన్‌టన్ పోస్ట్, హెరాల్డ్, ఎల్.బీ.సి. కెపిటల్ రేడియో, ఆల్టెన్ హెరాల్డ్, లండన్ లైవ్, ఇవి గాకా బీ.బీసి కి చెందిన 19 ప్రాంతీయ రేడియోల ద్వారా ఆదివారం నాడు మన ప్రతి నిధులకు అవకాశం కల్పించారు. వీటి ద్వారా చాలా మంది ప్రజానికం వరకు మన వార్తలు చేరుకున్నాయి. ప్రపంచములోని ప్రముఖ పాత్రికేయులందరు పాల్గొన్నారు. వారందరు కూడ తిరిగి వెళ్ళి వారి పత్రికలలో మీడియాలో జల్సా కార్యక్రమాలను ప్రసారం చేస్తామని, వార్తలను ప్రచురిస్తామని తెల్పినారు.

ఒక జపాని వార్త సంస్థకు చెందిన పాత్రికేయులు ఇట్లనిరి. నేను జల్సా సాలాన యొక్క శాంతియుత వాతవరణమునకు చాలా ప్రభావితుడినైనాను.అందరి ముఖాలలో సంతోషం వెల్లువిరిసెను. కాని అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో అందరు ఎందుకు ఎక్కిపడుచు ఏడ్చినారో నాకు అర్థం కాలేదు. అందుకు కారణం వారికి తరువాత వివరించడం జరిగింది. అహ్మది ముసల్మానులందరు ఆనందముతోనే ఉన్నారు. ఆ సమయంలో అహ్మదీ ముసల్మానులు అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించిన అనుగ్రహాల పట్ల కృతజ్ఞతలు తెల్పుకొనుచుండిరి. ప్రపంచ శాంతి, సామరస్యాల కోసం దుఆలు కూడ చేయుచుండిరి.

మరొక పాత్రికేయురాలు మహిళల జల్సా ప్రాంగణమును గూర్చి ఇట్లనిరి. గత సంవత్సరము కూడ నాకు జల్సాలో పాల్గొను అవకాశం లభించింది. కాని నేను మహిళల ప్రాంగణంలోకి వెళ్ళకుంటిని. ఈ సంవత్సరము మహిళల ప్రాంగణములోకి వెళ్ళు అవకాశం లభించింది. మీ మహిళలు పురుషుల కన్న ఎక్కువగా చదువుకున్న వారు, తెలివిగలవారు. వారు అన్ని విధాలుగా స్వతంత్రులు. జమాఅత్ పట్ల వారిలో స్వచ్ఛత చాలా అధికముగా గలదు. ఈ విషయం నన్ను చాలా ప్రభావితం చేసింది.

ఈ సంవత్సరము అఫ్రీకాలో కూడ జల్సా ప్రసారాలు ప్రసారమైనాయి. 15 టి.వి.చానళ్ళు ఇంగ్లాండ్ వార్షిక సభ కార్యక్రమాలను ప్రసారం చేసినవి. వాటిలో ఘానా, నైజీరియా, సేరిలేవన్, గ్యాంబియా, రెవండా, బూకీనా ఫాసు, బెనిన్, యుగెండా, మాలి, కొంగో బ్రెజావిల్ వీటితో పాటు మొదటిసారిగా బ్రొండి టెలివిజన్ కూడ జల్సా కార్యక్రమాలను ప్రసారం చేశాయి. మొత్తమ్మీద 50 మిలియన్ల మంది అఫ్రీకాలో సభా కార్యక్రమాలను తిలకించినారు. దీని వలన వందల అభిప్రాయములు కూడ అందినవి.

మొత్తానికి ప్రజల అభిప్రాయాలను వెల్లడించాలన్న, ప్రెస్‌కు సంబంధించిన విషయాలను వెల్లడించాలన్న ఇదొక వివరణ్మాతక అంశం. ఇతర శాఖల వారుకూడ అసాధరణమైన ప్రభావానికి గురి చేయు విధముగా బాధ్యతలను చేపట్టిరి. ప్రదర్శనశాలలు, రివ్యూవూ ఆఫ్ రిలీజియన్ కాకుండా ఆర్కైవ్యూ మరియు అల్ హాకం మొ॥వారు కూడ ప్రదర్శనశాలలను ఏర్పాటు చేశారు. ఫలితముగా ప్రజలకు జమాఅత్ విషయాలు బాగా తెలిసివచ్చాయి. జల్సాలో మరియు ప్రదర్శనశాలల నిర్వహాణలో సేవలన్నియు స్వచ్ఛందముగా నిర్వహించినవే. అభిప్రాయాలను వెల్లడించిన వారి ప్రకారం వీరందరు మౌనముగా ప్రచారం చేస్తున్న వారిలో లెక్కింపబడుదురు. పిల్లలు, స్త్రీలతో పాటు సేవకులందరు కూడ మౌన ప్రచారము చేయుచుండిరి. సేవకులందరిలో సత్ప్రవర్తన కనిపించినది, సేవా స్ఫూర్తి కూడ అమోఘమని ఈ సారి పాల్గొనువారందరు అన్నారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాల్గొన్న వారందరు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలిపిన తరువాత ఈ సేవకులందరికి కృతజ్ఞత తెలుపవలెను. వారి కొరకు దుఆ చేయవలెను. భవిష్యత్తులో కూడ సేవ చేయు అనుగ్రహము అల్లాహ్ తఅలా వారికి ప్రసాదించుగాక!

సేవకులు, సేవకురాలందరికి నేను కూడ కృతజ్ఞత తెలుపుచున్నాను. అల్లాహ్ తఆలా వారికి ప్రతిఫలమివ్వుగాక! గతము కంటే ఎక్కువ సేవ చేయుటకు అనుగ్రహించుగాక! అహ్మదియ్యా ఖిలాఫత్‌నకు సదా సహాయకులుగా వుందురు గాక! (ఆమీన్)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

# కర్మల సవరణ, మన బాధ్యతలు, హుజూరె అన్వర్ ఉపదేశముల ఆధారముగా

❄❄❄❄❄

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا ۔ يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَمَنْ يُطِعِ اللهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا

(అల్ ఆహ్‌జాబ్:71,72) అనగా ఓ విశ్వాసులారా అల్లాహ్‌కు భయపడుము. స్పష్టమైన సరియైన మాట మాటలాడుము. అతడు మీ కొరకు మీ కర్మలను సంస్కరించును. మీ పాపములను క్షమించును. ఎవడేని అల్లాహ్‌కు, అతని ప్రవక్తకు విధేయుడైనచో నిశ్చయముగా అతడు గొప్ప విజయము పొందినవాడగును.

نفس کو جارو کہ اِس جیسا کوئی دشمن نہیں      چپ کے چپ کے کرتا ہے پیدا وہ سامانِ دمار

అనగా మనసును చంపివేయుము. దాని వంటి మరో శత్రువు లేదు. గుప్తముగా వినాశనమునకు దాడి చేయును.

గౌ॥ శ్రోతలారా! "కర్మల సవరణ, మన బాధ్యతలు, హుజూరె అన్వర్ ఉపదేశముల ఆధారముగా" నా ఉపన్యాస శీర్షిక.

గౌ॥ సభికులారా! దేవుడు మానవున్ని పుణ్య, దుష్టత్వ శక్తి, సామర్థ్యముతో పుట్టించెను. కాని సత్పథము, దార్మార్గమును గుర్తించుటకు అతనికి వివేకము ప్రసాదించెను. మానవుడు సత్కర్మలు చేసి సత్పథమును అనుసరించినచో దేవుడు అతన్ని ఈ ఇహలోకములో కూడ గౌరవముతో సత్కరించి అతనికి మనశ్శాంతి, విశాలము బహుకరించును. పరలోకములో కూడ అతని కర్మల పట్టిక అతని కుడి చేతిలో పెట్టి కుడి వైపు వారిలో అతన్ని చేర్చును. అల్లాహ్ ప్రీతి, స్వర్గమునకు వారసులగు ఈ పక్షము అదృష్టవంతులు. ఉత్తమోత్తమ ప్రగతి గల స్థితిలో పుట్టించబడిన మానవుడు తన సహజ శక్తులను, సామర్థ్యములను అసందర్భమున, అనుచిత స్థానములో వినియోగించి దుష్కర్మలు చేసినచో కొన్ని సార్లు అతని సరియైన స్వభావము చనిపోవును. దుష్టత్వమును చాలా ఆదేశించు ఆత్మకు లోనై సిగ్గు, లజ్జ హద్దులను దాటి పోవును. అందుకే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు మనకు ఈ ప్రియమైన ఉపదేశము చేసిరి.

تم نے دنیا بھی کی جو فتح تو کچھ بھی نہ کیا      نفس وحشی و جفاکش اگر رام نہ ہو

అనగా మృగ, దుష్ట మనసును జయించలేనిచో మీరు ప్రపంచమును జయించినా ఏమి చేయలేదు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో విశ్వాసముతో పాటు పదే పదే సత్కర్మల ప్రస్తావన గలదు. విశ్వాసము తోటతో, సత్కర్మలు నదితో పోల్చబడెను. సత్కర్మల నీటితో నీరందించినంత వరకు విశ్వాస తోట సస్యశ్యామలముగా నుండును. దుష్కర్మలతో విశ్వాస తోట ఎండిపోవును. హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ ఖుత్బా జుమా 19 సెప్టెంబర్ 2014లో ఇట్లనిరి.

సత్కర్మలు లేని మానవుడు అందమైన శాఖలు కొట్టివేసి అందవిహీనముగా మారిన వృక్షము వలె మారును. దాని ఫలములు వృధా చేయబడును. దాని నీడనిచ్చు శాఖల నుండి ప్రాణులకు లబ్ది కలగకుండా చేయబడును. ఇటువంటి శాఖలు లేని, ఎటువంటి లబ్ది చేకూర్చని, వృక్షము వైపు ఎవరు చూడరు. ఎవరి దృష్టి దానిపై పడదు. సస్యశ్యామలముగా, నిండుగా నున్న, అందమైన వృక్షముపైనే ప్రతి ఒక్కరి దృష్టి పడును. సమాయానుసారము ఫలములు, పుష్పములతో నిండుచున్న, వేసవిలో నీడనిచ్చు వృక్షమును ప్రజలు ఇష్టపడుదురు. సత్కర్మల సస్యశ్యామల శాఖలు, ఫలములు అందమును చూపనిదే, లాభము కలిగించనిదే కేవలము విశ్వాస ప్రకటన, ప్రత్యక్ష్యము, దాని వేర్ల దృఢత్వ ప్రకటన దేనికి పనికిరాదు".

హుజూర్ ఇట్లనిరి. "నేడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిస బానిసల కర్తవ్యమేమనగా ఇస్లాం సౌందర్యము వైపు ప్రపంచమును ఆకర్షించు విధముగా విశ్వాస మూలములను దృఢపరచుచు సత్కర్మల అందమైన ఆకులు, శాఖలు, ఫలములు కావలెను. ప్రపంచమునకు లబ్ది చేకూర్చువారము, అల్లాహ్‌తో ప్రేమను ఏర్పాటు చేయువారము, అల్లాహ్‌ను ప్రేమించువారము కూడ మనమే కావలెను. మానవులతో ప్రేమకు కూడ ప్రాధాన్యత మనమివ్వవలెను. మానవుల శ్రద్ధను ఆకర్షించువారము కూడ మనమే కావలెను. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరు ఉద్దేశమును మనము పూర్తి చేయలేము".

(ఖుత్బా జుమా 19 సెప్టెంబర్ 2014)

"మనము మన సత్కర్మల వలె గొప్ప ప్రవర్తనలు చూపినప్పుడే, మన వీధి, నగరము, దేశములో సత్కర్మల వలన ఇస్లాం సౌందర్యమును చూపినప్పుడు మనము అహ్మదీయులమైన హక్కును నెరవేర్చగలము. అన్ని రకముల పీడనములు, జగడములు, చాడీలు చెప్పు అలవాట్లు, ఇతరులను కించపరచు, దయారహిత, ఉపకారము చేసి పీడించే వారిలో మనము చేరకూడదు. ఈ విషయముల నుండి దూరముండి గొప్ప ప్రవర్తనలను ప్రత్యక్ష్యము చేయువారము కావలెను".

(ఖుత్బా జుమా 19 సెప్టెంబర్ 2014)

ఓ మసీహె ముహమ్మదీ వృక్షపు శాఖలారా! నేడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ ప్రియమైన జమాఅత్‌ను సత్కర్మల వైపు పిలుచుచున్నారు. ఏ ఉద్దేశము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరో ఆ ఉద్దేశము వైపు పిలుచుచున్నారు. సత్కర్మలతో ఇస్లాం, అహ్మదియ్యత్ విజయము సంభవించునను నిబంధన వున్నందున ఆ మహా గొప్ప విప్లవము వైపు మనలను పిలుచుచున్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఖిలాఫత్‌ను అలంకరించినప్పటి నుండి కర్మల సవరణ, పవిత్ర ఆత్మ వైపు ప్రత్యేకంగా సూచించుచున్నారు. 29 నవంబర్ 2013 నుండి 7 ఫిబ్రవరి 2014 వరకు కర్మల సవరణ గురించి ఖుత్బాలిచ్చిరి. సమయ, కాలపు అవసరము ప్రకారమే వర్తమాన ఖలీఫా సూచింతురని మన విశ్వాసము, మన నమ్మకము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మాహుల్లాహు అన్‌హు ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా ఏదేని ఉద్యమమును అహ్మదియ్య ఖలీఫా హృదయమలో కలిగించునో భవిష్యత్తులో శుభకరమైన విషయములకు నాంది పలుకబోతున్న తప్పక అల్లాహ్ సూచనలతో కూడినదని మీకు పూర్తి సంతృప్తి కలుగవలెను. బాహ్యముగా సాధారణ పిలుపుతో మొదలయ్యే ఈ ఉద్యమము ఒక గొప్ప భవనముగా నిర్మితమగును. అల్లాహ్ తఆలా స్థాపించిన మసీహ్ మౌవూద్ ఖలీఫా ఉద్యమమైనందున ఇందులో మీ ఊహకందని రీతిలో శుభములు కలుగునని మీరు పొల్గొందురు". (మాసపత్రిక ఖాలిద్ రబ్వా జూన్ 1986 పుట 21)


**నూరుల్ ఇస్లాం వేళలు**

ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు

ప్రతి శుక్రవారము సెలవు

టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131

ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యాను గూర్చి వివరములు తెలుసుకోగలరు.

web: www.alislam.org,

www.ahmadiyyamuslimjamaat.in

## జమాఅత్ సభ్యులు ఈ దుఆలను అధికముగా పఠించగలరు.

సయ్యిదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఅలా బినస్రిహిల్ అజీజ్ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ మొదటి రోజు అనగా దివి: ఆగష్టు 3, 2018న ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ క్రింది దుఆలను మరియు దురూద్ షరీఫ్‌లను అధికముగా పఠించమని జమాఅత్ సభ్యులకు సూచించడం జరిగింది.

(1) اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی آلِ مُحَمَّدٍ کَمَا صَلَّیْتَ عَلٰی آلِ إِبْرَاهِيمَ وَعَلٰی آلِ إِبْرَاهِيمَ إِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ اَللّٰھُمَّ بَارِکْ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی آلِ مُحَمَّدٍ کَمَا بَارَکْتَ عَلٰی إِبْرَاهِيمَ وعَلٰی آلِ إِبْرَاهِيمَ إِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ۔

**1) అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

(2) رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً ۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ (آل عمران:9)

**2). రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

(3) رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ (آل عمران:148)

**3). రబ్బనా అఘ్ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఆలే ఇమ్రాన్:148)**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహణ అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

(4) رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ۫ وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ

**4). రబ్బనా జలమ్‌నా అన్ ఫుసనా వ ఇన్ లమ్ తఘ్ఫిర్‌లనా వ తర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24).**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము మా ప్రాణాలపై దౌర్జ్యము చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ము క్షమించనిచో, మాపై కరునించనిచో మేము నష్టపోయేవార మగుదుము.

(5) رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ (البقرہ:202)

**5). రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖీనా అజా బన్నార్ . (బఖ్రాహ్: 202)**

అనువాదము: ఓ నా ప్రభువా! మాకు ఈ ప్రపంచములో మంచిని ప్రసాదించుము, పరలోకములో శ్రేష్టతను అందించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

(6) اَللّٰهُمَّ اِنَّا نَجْعَلُكَ فِيْ نُحُوْرِهِمْ وَنَعُوْذُبِكَ مِنْ شُرُوْرِهِمْ

**6). అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుఋవుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము.

(7) رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِيْ وَانْصُرْنِيْ وَارْحَمْنِيْ (الہامی دعا حضرت مسیح موعودؑ)

**7). రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని,వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2018 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

2. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

3. లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు ఉపశాఖలకు చెందిన స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 13 SEP 2018 Issue No. 37

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.

## ఇరుగు పొరుగు వారితో సత్ప్రవర్తనగా వ్యవహరించుట:-

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇరుగు పొరుగు వారితో అన్యోన్యముగా వ్యవహరించేవారు. వారిట్లు తెలిపేవారు. ఇరుగు, పొరుగు వారితో సత్ప్రవర్తన కలిగి ఉండవలెనని జిబ్రాయీల్ నన్ను పదే పదే ఆదేశించుచుండెను. తుదకు ఇరుగు పొరుగు వారిని ఆస్థిలో వారసులుగా చేయునని నేను ఊహించితిని.

హజ్రత్ అబూజర్ ఘఫ్ఫారి (రజి) ఇట్లు తెలిపిరి. నాతో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనేవారు. ఓ అబూజర్! నీవు ఎప్పుడైన చారు చేసినచో చింత నీరు ఎక్కువ పోయుము. తమ ఇరుగు పొరుగు వారిని దృష్టిలో ఉంచుకొనుము. ఇతర వస్తువులు ఇవ్వవలసిన అవసరం లేదు.

అరబ్ గ్రామీణుల ఉత్తమ ఆహారము పులుసు వంటకాలు కావున పొరుగు వారి సహాయము గురించి ఈ ఆహారమునే గూర్చియే ప్రస్తావించిరి. తమ రుచి కొరకు తాపత్రయ పడకుము. మీ ఇరుగు పొరుగు వారు మీ ఆహారములో చేరవలెనని ఆలోచించుము.

హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖనము ప్రకారము రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి కూర్చొని ఉండగా ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణము అతడు ఎన్నటికి విశ్వాసి కాడు. అల్లాహ్ ప్రమాణము అతడు ఎన్నటికి విశ్వాసుడు కాలేడు. అల్లాహ్ ప్రమాణము అతడు ఎన్నడు విశ్వాసుడు కాలేదు. ఓ రసూలుల్లాహ్ ! ఎవరు విశ్వాసి కారని అనుచరులు అడిగిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరి వలన నష్టము, దుష్ప్రవర్తన నుండి ఇరుగు పొరుగు వారు సురక్షితముగా ఉండరో అతడని సమాధానమిచ్చిరి. తమ పొరుగు వారిని దృష్టిలో ఉంచుకొమ్మని హుజూర్ (స) మహిళలకు కూడ ఉపదేశించేవారు.

ఒకసారి వారు (స) స్త్రీలలో ఉపదేశిస్తూ ఇట్లనిరి. ఎవరైన తలకాయ లేదా కాళ్ళ మాంసము వండినను అందులో పొరుగు వారికి కూడ కొంత పంపించవలెను. (బుఖారి)

హుజూర్ (స) తరుచు అనుచరులకు ఈ విధముగా ఉపదేశించేవారు. మీ ఇరుగు పొరుగు వారు మీ ప్రహరి గోడలో ఒకవేళ ఏదేని మేకును కొట్టినచో లేదా మీకు నష్టము వాటిల్లకుండా మీ గోడతో ఏదేని పని చేసుకున్నచో మీరతనిని అడ్డుకొనకుము.

హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖనం ప్రకారము రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించేవారు. అల్లాహ్‌ను, ప్రళయ దినమును విశ్వసించే వ్యక్తి తన ఇరుగు పొరుగు వారికి బాధ కలిగించ కూడదు. అల్లాహ్‌ను , ప్రళయ దినమును విశ్వసించే వ్యక్తి తన అతిథిని నొప్పించకూడదు. అల్లాహ్‌ను , ప్రళయ దినమును విశ్వసించే వ్యక్తి సత్యము పలుకవలెను. లేనిచో మౌనముగా ఉండవలెను.

(బుఖారి, ముస్లిం)

## తల్లిదండ్రులు, ఇతర బంధువులతో సత్ప్రవర్తనగా వ్యవహరించుట:-

ప్రపంచములో అధికులు యుక్త వయస్సుకు చేరుకోగానే తమ భార్య పిల్లల యోగక్షేమాలలో మునిగిపోయి తల్లిదండ్రులను చూసుకునే విషయంలో చాలా వరకు అలక్ష్యం చూపిస్తుంటారు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ చెడును దూరం చేయుటకు తల్లిదండ్రులతో సత్ప్రవర్తనతో వ్యవహరించు ప్రాముఖ్యతను తరచుగా స్పష్టము చేసేవారు.

హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ఒక వ్యక్తి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లుఅడిగెను. ఓ రసూలుల్లాహ్ ! నా సత్ప్రవర్తనకు ఎవరు అధికముగా అర్హులు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ తల్లి అని సమాధానమిచ్చిరి. ఓ రసూలుల్లాహ్! తరువాత ఎవరు అర్హులు అని అడుగగా, హుజూర్ (స) మీ తల్లియే అని మరల సమాధానమిచ్చిరి. ఆ తరువాత ఎవరు అర్హులు అని ఆ వ్యక్తి అడుగగా, మరల హుజూర్ (స) మీ తల్లియే అని సమాధానమిచ్చిరి. ఆ వ్యక్తి నాలుగవసారి ఓ రసూలుల్లాహ్! ఆ తరువాత ఎవరు అర్హులు అని అడుగగా, అప్పుడు హుజూర్ (స) మీ తండ్రి అని, వారి తరువాత మీ బంధువులని సమాధానమిచ్చిరి. (బుఖారి, ముస్లిం)

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి దండ్రులు, తాతా గారు వారి (స) బాల్యంలోనే మృతి చెందియుండిరి. కేవలం వారి సతీమణుల తల్లిదండ్రులు, పెద్దలు జీవించియుండిరి. వారు ఎల్లప్పుడు ఆయా పెద్దలను గౌరవించేవారు. మక్కాను జయించి వారు ఒక విజేయ సేనాపతిగా మక్కాలో ప్రవేశించినప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) తమ తండ్రిని హుజూర్ (స) తో కలుపుటకు తీసుకవచ్చిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం " నీవు వారిని ఎందుకు బాధ పెట్టితివి. నేనే వారి వద్దకు వెళ్ళేవాడిని కదా " అని అనిరి.

హుజూర్ (స) తరుచుగా తమ అనుచరులతో ఇట్లనేవారు. తమ వృద్ధ తల్లిదండ్రుల కాలము పొంది కూడ స్వర్గమునకు అర్హుడు కాని వాడు అత్యంత దౌర్భాగ్యుడు. అనగా తల్లి దండ్రుల సేవ మానవున్ని అల్లాహ్ అనుగ్రహములకు వారసున్ని చేయును.

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పుడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz